

# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శుక్రవారం 11, జూలై 2025 16 పేజీలు


తరాలు మారుతున్న భద్రాచలం నియోజకవర్గంలోని వెంకటాపురం, చర్ల రహదారి తలరాత మారడం లేదు. రోజురోజుకి రూపు కోల్పోతున్న రహదారి మరమ్మతులు చేపట్టడానికి సంబంధిత శాఖ అధికారులు ఇప్పట్లో నిద్రమత్తు వదిలేలా లేరు.గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు వెచ్చిస్తున్నామంటూ రాజకీయంగా పబ్బం గడుపుకోవడానికి చెప్పే మాయమాటలతో నియోజకవర్గ ప్రజలను మభ్యపెడుతూన్నారని నియోజకవర్గ ప్రజలకు ఎద్దేవా చేస్తున్నారు. రహదారుల అభివృద్ధి అంతా కాగితాలపైనే తప్ప.. కార్యరూపం దాల్చిన సందర్భాలు లేవు. వెంకటాపురం మండల సరిహద్దులో ఉన్న యాకన్నగూడెం నుండి రామచంద్రాపురం గ్రామం వరకు ఉన్న రహదారి పై అడుగు అడుగున చెరువులను తలపిస్తున్న పెద్ద పెద్ద గుంటలు దర్శనమిస్తున్నాయి.

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో(వెంకటాపురం) ప్రభాత వార్త

ఇసుక ర్యాంపుల పుణ్యమా అంటూ మన్యంలో రహదారులు చిద్రం...

భద్రాచలం టూ

# ఎమ్మెల్యే గారు అభివృద్ధి జాడేది? మన్యానికి దారేది..!





ఈ రహదారిపై ప్రయాణం ప్రాణ సంకటమే అంటున్న ప్రజానీకం...

ఏఐ టెక్నాలజీ యుగంలో మన్యంలో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే..

2 లో..

ఆర్అండ్బి శాఖ అధికారులు నిద్రమత్తులో జోగుతున్నారా

భద్రాచలం నియోజకవర్గ పరిధిలో రూపు కోల్పోయిన రహదారి

బురద గుంటలను తలపిస్తున్న వెంకటాపురం, చర్ల ప్రధాన రహదారి

తేటతెల్లం.. కాగితాలకే పరిమితం అవుతున్న అభివృద్ధి

153 కి.మీ ములుగు

## డ్రైన్ల నిర్మాణం తరువాతే రోడ్లు వేయాలి

బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్

53 వ డివిజన్ లో క్షేత్ర స్థాయిలో చేపట్టనున్న అభివృద్ధి పనుల పరిశీలన

భవన నిర్మాణ అనుమతుల జారీ కోసం పరిశీలన



9వ పేజీలో...

## మెగా ఆయిల్‌ఫామ్ ప్లాంటేషన్‌ను ప్రారంభించిన కలెక్టర్

- రైతులు ముందుకు రావాలి - భారీ రాయితీతో డ్రిప్ పరికరాల అందచేత - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

వివరాలు 8 లో..

## రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలి

భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న మంత్రి కొండా సురేఖ

భద్రకాళీ శాకాంబరీ నవరాత్రి మహోత్సవాల సందర్భంగా అటవీ,పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ గురువారం వరంగల్ భద్రకాళీ అమ్మవారిని దర్శించుకున్నారు.

హన్మకొండ బ్యూరో, ప్రభాత వార్త



2 లో..




**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో(వెంకటాపురం) ప్రభాత వార్త :**

తరాలు మారుతున్న భద్రాచలం నియోజకవర్గం లోని వెంకటాపురం, చర్ల రహదారి తలరాత మారడం లేదు.రోజురోజుకి రూపు కోల్పోతున్న రహదారి మరమ్మతులు చేపట్టడానికి సంబంధిత శాఖ అధికారులు ఇప్పట్లో నిద్రమత్తు వదిలేలా లేరు.గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు వెచ్చిస్తున్నామంటూ రాజకీయంగా పబ్బం గడుపుకోవడానికి చెప్పే మాయమాటలతో నియోజకవర్గ ప్రజలను మభ్యపెడుతూన్నారని నియోజకవర్గ ప్రజలకు ఎద్దేవా చేస్తున్నారు.రహదారుల అభివృద్ధి అంతా కాగితాలపైనే తప్ప.. కార్యరూపం దాల్చిన సందర్భాలు లేవు.వెంకటాపురం మండల సరిహద్దులో ఉన్న యాకన్నగూడెం నుండి రామచంద్రాపురం గ్రామం వరకు ఉన్న రహదారి పై అడుగు అడుగున చెరువులను తలపిస్తున్న పెద్ద పెద్ద గుంటలు దర్శనమిస్తున్నాయి. ఈ క్రమంలో ఈ రహదారిపై ప్రయాణం చేయాలంటే... ప్రయాణం ప్రాణ సంకటంగా మారిందని వాహనదారులు, ప్రజలు వాపోతున్నారు.

భద్రాచలం నియోజకవర్గంలోని వెంకటాపురం మండలం యాకన్నాగూడెం గ్రామం బ్రిడ్జి దగ్గర రెండు లారీలు దిగబడి రాకపోకలు అంతరాయం కలగడంతో అంతంత మాత్రమే ఉన్న వాహనాల రాకపోకలకు మరింత అంతరాయం కలిగింది. ప్రస్తుతం ఈ రోడ్లు పరిస్థితి దినపరిస్థిలో ఉంది.వర్షాల వల్ల, గోదావరి వరదల వల్ల లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలంటే అధికారులు,ప్రజాప్రతినిధులకి ఈ రహదారే దిక్కు. విపత్కర పరిస్థితులలో సమస్య పరిష్కారం కోసం చొరవ తీసుకోవాలన్న సాయం అందించడం కష్టమే ..

## మన్యంలో రహదారుల అభివృద్ధి 20 సంవత్సరాలు వెనక్కి...

ఇసుక ర్యాంపుల వల్ల వెంకటాపురం, వాజేడు మండలాలలో ప్రధాన రహదారులు పెద్ద ఎత్తున ధ్వంసమై అభివృద్ధిలో 20 సంవత్సరాలు వెనకకు వెళ్లాయి.అధిక లోడుతో వస్తున్న ఇసుక లారీలతో రోడ్లు పాడైపోయి, బ్రిడ్జిలు కుంగిపోయి నెల రోజుల నుండి ఆర్టీసీ బస్సును కూడా నడపలేని స్థితిలో ఉందంటే ఇక్కడ రహదారుల పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు.ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లే పిల్లలు, కాలేజ్ పిల్లలురవాణా సౌకర్యం లేక కాలేజ్ కి వెళ్లకుండా ఉండిపోతున్నారు.ప్రపంచం అంతా ఏఐ టెక్నాలజీతో పరుగులు పెడుతుంటే మన్యంలో రహదారుల పరిస్థితి మాత్రం ఎంతో వెనకబడింది. స్థానిక ప్రజలు అత్యవసర పరిస్థితిల్లో మెరుగైనా వైద్యం కోసం

ఆసుపత్రులకు వెళ్లాలంటే ప్రాణాలు గాల్లో దీపంలా పెట్టడమే.. నిత్యం వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులు చర్ల నుండి వాజేడు వరకు రాకపోకలు కొనసాగుతున్నారు. ఈ నెల రోజుల నుండి బస్సులు లేక,చిరు ఉద్యోగులు,వ్యాపారులు సొంత వాహనాలతో ప్రయాణం చేయలేని పరిస్థితి ఉందంటే.. ఈ రహదారి ఎంత అధ్వానంగా ఉందో మాటలతో వర్ణించలేము. తప్పనిప్పరి పరిస్థితులలో ఈ రహదారిపై ప్రయాణం చేసినవారు లారీల ట్రాఫిక్ తో నరకం అనుభవిస్తున్నారు.ఈ రెండు మండలాలు ములుగు జిల్లాలో కలపడం వలన ఇంకా వెనక పడిపోయాయని ప్రజలు ఆరోపిస్తున్నారు.ఈ రెండు మండలాల ప్రజలు ఓట్లు వేసే యంత్రాలుగానే ప్రజా ప్రతినిధులు భావిస్తున్నారా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఈ ప్రాంత ప్రజలు రహదారి సౌకర్యాలు లేక అడవిలోని జంతువులాకాలం వెళ్ళదిస్తున్నారు. ఈ ప్రాంత ప్రజలు తెలంగాణ లోనే ఉన్నారా? ఇంకెక్కడైనా ఉన్నారా...ప్రజా పరిపాలనలోనే ఉన్నారా..? ఇక్కడ అధికారులు ఉన్నట్టా...? లేనట్టా...?ప్రజాప్రతినిధులు,అధికారులు ఉంటే... రహదారి మరమ్మత్తులపై చిన్న చూపు ఎందుకని ప్రజలు ప్రశ్నిస్తున్నారు...



## వెంకటాపురం టూ యాకన్నగూడెం ప్రయాణం ప్రాణ సంకటమే..



వెంకటాపురం మండల కేంద్రం నుండి యాకన్నగూడెం ప్రయాణం ప్రాణ సంకటం గా మారింది. రోడ్లు అన్ని బురద గుంటలను తలపిస్తున్నాయి. ఇసుక లారీల పుణ్యమా అంటు ఇరువైపులా ఇసుక లారీలు దిగబడు తున్నాయి. ప్రజలు ప్రమాదపు టంచుల్లో ప్రయాణం కొనసాగిస్తున్నారు. జిల్లా అధికారులు ఏజెన్సీ ప్రాంతాల్లో రోడ్ల సమస్యని పక్కన పెట్టడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదురుకుంటున్నారు. మన్యం రోడ్లు పెద్ద పెద్ద గోతులను తలపిస్తున్నాయి.ఇంత దారుణంగా రోడ్ల పరిస్థితి వున్న జిల్లా అధికారుల స్పందన కరువైయింది.జిల్లా కలెక్టర్ స్పందించి ఏజెన్సీ ప్రాంతంలో రోడ్లను బాగుచేయాలని కోరుతున్నాం

**గంప.రాంబాబు,బిఆర్ఎస్ మండల అధ్యక్షులు. వెంకటాపురం.**

## ఎమ్మెల్యే గారు మా మన్యం రోడ్లు బాగుచేయండి.



మా మన్యం రోడ్లు పెద్ద పెద్ద గోతులను తలపిస్తున్నాయి. మా రోడ్లు బాగుచేయండి అని అర్ అండ్ బి అధికారులకు ఎన్ని సార్లు మొర పెట్టుకున్న ఫలితం లేదు. ప్రజల ప్రయాణం నిత్యంనరకంగా వుంది. విద్యార్థులు, ఉద్యోగులకి ఈ రహదారిలో ప్రయాణం పెద్ద సమస్యగా ఉండి,నిత్యం పెను భారంగా మారింది.ఇసుక లారీలతో నిత్యం ట్రాఫిక్ సమస్య.. అడుగుకో గుంతలో దిగబడడంతో ప్రయాణం సాగటం లేదు.మన్యం ప్రజల రోడ్డు సమస్య ఎమ్మెల్యే గారు త్వరగతిన పరిష్కరించాలి.

**గ్యానం.వాసు,సిపిఐ(ఎం) వెంకటాపురం మండల కార్యదర్శి**



## రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలి

### భద్రకాళి అమ్మావారిని దర్శించుకున్న మంత్రి కొండా సురేఖ..

**హన్మకొండ బ్యూరో, ప్రభాత వార్త :** భద్రకాళీ శాకాంబరీ నవరాత్రి మహోత్సవాల సందర్భంగా అటవీ,పర్యావరణ,దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖ గురువారం వరంగల్ భద్రకాళీ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో మంత్రి కొండా సురేఖ కు ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రి కొండా సురేఖ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని పూజించిన మంత్రి కొండా సురేఖ రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధిలో మరింత ముందుకు పోవాలని మంత్రి కొండా సురేఖ ప్రార్థించారు. అమ్మ వారి ఆశీస్సులు వరంగల్ నగర ప్రజలకు ఎలావేళలా ఉండాలి అమ్మ వారిని వేడుకున్నారు.

## భక్తిశ్రద్ధలతో.. శిరిడిసాయిబాబా, గీతమందిర్‌లో గురు పౌర్ణమి వేడుకలు..

### గురునామస్మరణతో మారుమ్రోగిన జమ్మికుంట

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**

వ్యాసపౌర్ణమి (గురుపౌర్ణమి) పర్వదినం సందర్భంగా గురువారం జమ్మికుంట పట్టణంలోని శ్రీ లక్ష్మిగణపతి శిరిడిసాయిబాబా, శ్రీకృష్ణ గీతామందిర్ ఆలయాలలో ఉదయం 5గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు గురుపౌర్ణమి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా శిరిడి సాయిబాబా ఆలయాలలో కాగడ మండపారధన, ఆవాహిత దేవత హోమం, పూర్ణహుతి, నక్షత్ర కలశభిషేకం, పంచామృతాభిషేకం, నవగంగాభిషేకం, అశేశంగా తరలివచ్చిన భక్త జనుల మధ్య కన్నుల పండుగగా నిర్వహించారు. అనంతరం బాబా విగ్రహాన్ని దేదివ్యమానంగా సప్తవర్ణాల పుష్పాలతో అలంకరించారు. మధ్యాహ్నం 12గంటల సమయంలో ప్రత్యేక అర్చన కార్యక్రమాలు నిర్వహించి, మధ్యాహ్న హారతి స్వామివారికి అందజేసారు. అశేశంగా తరలివచ్చిన భక్తులు శిరిడి సాయిబాబాను దర్శిం చుకుని, మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో మహాఅన్నదాన కార్యక్రమం నిర్వహిం చారు. సాయంత్రం 6గంటల ప్రాం తంలో బాబాకు సహాస్త్ర నామఅర్చన, పల్లకిసేవ నిర్వహించి శేజ హారతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు సముద్రాల ప్రసాదా చార్యులు, సముద్రాల కిషోరాచార్యులు, హర్షాచార్యులు, బాచి ఆచార్యులు పాల్గొనగా, ఆలయ ఉత్సవ నిర్వాహ కులు, వేలాది మంది భక్తులు పాల్గొ న్నారు. జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లి శ్రీ భక్తాంజనేయస్వామి ఆలయంలో గురుపౌర్ణమి సందర్భంగా మాజీ సర్పంచ్ బొద్దుల రవీందర్ ఆధ్వర్యంలో ఆలయ ఆవరణలో ఔదంబర వృక్షం (మేడిచెట్టు)కు కర్ణాటక రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం నుండి గానుగాపూర్ నుండి తీసుకువచ్చిన శ్రీ దత్తాత్రేయ స్వామి పాదికలకు ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ శేషం వరప్రసాద్‌శర్మ ప్రత్యేక పూజలు చేసారు. ఈ సందర్భంగా ఆలయంలో శ్రీ గణపతి, శ్రీ సుబ్రహ్మణ్య స్వామి, శ్రీ దత్తాత్రేయస్వామి సహిత శ్రీ భక్తాంజనేయస్వామికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేముల రవీందర్, పూసాల సతీష్, ఒల్లాల బావుశెట్టిలతో పాటు పలువురు భక్తులు పాల్గొన్నారు.

## గీతమందిర్ ఆలయంలో లక్ష కుంకుమార్చన, లక్ష పుష్పార్చనలు..

గురుపౌర్ణమి సందర్భంగా జమ్మికుంట పట్టణంలోని గీతామందిర్ (శ్రీకృష్ణ) ఆలయంలో శ్రీకృష్ణ భగవానునికి, లక్ష్మిదేవికి ఆలయ అర్చకులు ఉదయం గురుపౌర్ణమి సందర్భంగా పంచామృతాలతో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అనంతరం దేదివ్య మానంగా అలంకరించారు. ఆశేశంగా తరివచ్చిన మహిళలు వేద మంత్రోశ్చరణల మధ్య లక్ష కుంకుమార్చనలు, లక్ష పుష్పార్చన అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గురుపౌర్ణమి పర్వదినం సందర్భంగా వేలాది మంది భక్తులు ఆలయాలలో కిటకిటలాడారు.

# కలకలం రేపిన తల్లికొడుకుల అనుమానాస్పద మృతి

**- క్లూస్‌టీంతో పోలీసుల దర్యాప్తు**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

జనగామ జిల్లాకేంద్రంలో అనుమానాస్పద స్థితిలో తల్లీకొడుకుల మృతి గురువారం కలకలంరేపింది. స్థానికుల వివరాలు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. జనగామ జిల్లాకేంద్రంలోని గిర్నిగడ్డలోని తమ ఇంట్లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు రామ్ దయాకర్‌రెడ్డి (55), అతడి తల్లి అహల్యదేవి(80) అనుమానాస్పద స్థితిలో మృతిచెంది ఉండగా విషయాన్ని గమనించి స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి డీసీపీ రాజమహేంద్రనాయక్ సిబ్బందితో చేరుకుని పరిశీలించారు. ఈసందర్భంగా క్లూస్‌టీంతో దర్యాప్తు చేపట్టారు. కాగా, సంఘటనకు సంబంధించి రాందయాకర్‌రెడ్డి సోదరుడు హైదరాబాద్ నివాసి అయిన చారబుడ్ల వాసుదేవరెడ్డి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు



మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. గురువారం ఉదయం 9గంటల సమయంలో జనగామలోని తమ ఇంటిపక్కనగల రొండ్ల భాగ్యమ్మ తనకు ఫోన్‌చేసి మా అమ్మ చారబుడ్ల అహల్యదేవి, తమ్ముడు రాం దయాకర్‌రెడ్డి ఇంట్లో అపస్మారక స్థితిలో పడి ఉన్నారని తెలియచేయగా వెంటనే హైదరాబాద్‌నుంచి వచ్చి చూసే సరికి ఇద్దరూ చనిపోయి ఉన్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. కాగా, ఇద్దరికి అనారోగ్యంతో కొన్నిరోజుల నుంచి బాధపడుతున్నారని, అమ్మకు, తమ్ముడికి కూడా స్పైన్ సర్జరీ అయ్యిందని, మా అమ్మ మందుల మీదనే బతుకుతుండేవారని, ఈ మరణాలపూ మాకు ఎటువంటి సందేహాలు లేవని, కానీ విచారణ జరిపి తమకు తగిన న్యాయం చేయాలని ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు. ఫిర్యాదు దారుడు వాసుదేవరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదుచేసి క్లూస్‌టీంతో దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

# వనమహోత్సవం

**- మణుగూరులో విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి మొక్కలు నాటిన ఎమ్మెల్యే పాయం**

*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 10 :*

అత్యంత ప్రతిష్టాత్మకంగా రాష్ట్రప్రభుత్వం చేపట్టిన వనమహోత్సవం-2025 కార్యక్రమంలో భాగంగా మణుగూరు మండలం సాంబాయిగూడెం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పినపాకను హరితవనంగా మార్చాలని, ప్రతిఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. రాష్ట్రప్రభుత్వం ఆకుపచ్చ తెలంగాణ సాధనను లక్ష్యంగా పెట్టుకొని వనమహోత్సవం కార్యక్రమాన్ని పెద్దఎత్తున నిర్వహిస్తుందన్నారు. అడవులుంటేనే వర్షాలు విస్తారనంగా కురుస్తాయని, అడవులతో ఎన్నో ప్రయోజనాలున్నాయన్నారు. ప్రజలు ఉద్యమంలా మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తహశల్దార్ అద్దంకి నరేష్, ఎంపీడీవో టి.శ్రీనివాసరావు, ఎంపీవో పి.వెంకటేశ్వర్లు, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, తరుణ్‌రెడ్డి, చైతన్యనాయుడు, తమ్మిశెట్టి సాంబ, గుండగాని నాగేశ్వరరావు, ఎస్.రవీందర్‌రెడ్డి, సీతయ్య, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

**- ఇందిరమ్మ ఇండ్లకు భూమిపూజ**

మణుగూరు మండలం రామానుజవరం, సాంబాయిగూడెం గ్రామాల్లో గురువారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రప్రభుత్వం ఇందిరమ్మ గృహనిర్మాణ పథకం కింద ఒక ఇంటికి రూ.5లక్షలు ఇస్తుందన్నారు. ఈ పథకం దేశానికి ఆదర్శప్రాయమని, అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తానని, ఎవరు అధైర్యపడవద్దన్నారు. ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు వేగవంతంగా ఇండ్లు నిర్మించుకోవాలన్నారు. ఎవరైనా ఇందిరమ్మ ఇండ్ల విషయంలో చేతివాటం ప్రదర్శిస్తే ఉపేక్షించేది లేదని అలాంటివారిపై కఠినచర్యలు ఉంటాయని ఆయన తెలిపారు.

# క్రమక్రమంగా పెరుగుతున్న గోదావరి

**-నేడు 12 గంటల సమయంలోపు మొదటి ప్రమాద హెచ్చరికకు చేరువలో ప్రవాహం**

**-గురువారం 27 అడుగుల వద్దకు చేరిన నీటిమట్టం**

**-అప్రమత్తం అవుతున్న అధికార యంత్రాంగం**

*భద్రాచలం, ప్రభాతవార్త :*

భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం క్రమక్రమంగా పెరుగుతుంది. ఎగువన కురిసిన భారీ వర్షాలకు ప్రాజెక్టు నిండడంతో వరద నీరంతా దిగువ ప్రాంతానికి విడుదల చేశారు. కాళేశ్వరం వద్ద 6లక్షల క్యూసెక్కుల నీటిని దిగువ ప్రాంతానికి విడుదల ఆ చేయగా ఆ వరద తాకిడి గురువారం సాయంత్రం నుంచి భద్రాచలం వద్దకు చేరుతుంది. అదేవిధంగా ప్రాణహిత నది నుంచి ఔట్‌ఫ్లో పెరుగుతూ 7 లక్షల క్యూసెక్కులకు చేరుకోగా, సమ్మక్క బ్యారేజీ నుంచి ఇంద్రావతితో సహా 8 లక్షల క్యూసెక్కుల వరకు విడుదలయ్యే అవకాశం ఉంది. కాగా పూర్తి స్థాయిలో ఈ వరద తాకిడి శుక్రవారం మధ్యాహ్నం వరకు ఉంటుందని సీడబ్ల్యూసీ అధికారులు అంచనాకు వచ్చారు. భద్రాచలం వద్ద నుంచి దిగువ ప్రాంతానికి ఈ వరద నీరు మధ్యాహ్నం 12 గంటల నుంచి 1 గంట వరకు ప్రవహిస్తుందని, అదే తాకిడి గోదావరి ఉప నది అయిన శబరి వద్ద కూడా పెరుగుతుండడంతో భద్రాచలం వద్ద గోదావరి ప్రవాహం నెమ్మదిగా ఉంటుందని, కాగా సుమారు 37 అడుగుల నుంచి 38 అడుగుల ఎత్తులో ఈ ప్రవాహం సాగుతుందని అధికారులు నిర్ధారణకు వచ్చారు. కేవలం ఈ వరద నీరు మాత్రమే ఇన్ ఫ్లో అవుతుంటే గోదావరి ప్రవాహం సాధారణ స్థాయిలోనే ఉంటుందని, మరలా ఎగువ నుంచి కొత్త నీరు వస్తే మాత్రం మొదటి ప్రమాద హెచ్చరికకు చేరువ(43 అడుగుల ఎత్తు)లో గోదావరి నీటిమట్టం చేరుకుంటుందని అధికారులు అంచనాకు వస్తున్నారు.

ఇదిలా ఉండగా ... బుధవారం ఉదయం 6 గంటలకు 22.40 అడుగుల వద్దకు చేరిన గోదావరి నీటిమట్టం గురువారం ఉదయం 6 గంటలకు 23.30 అడుగులకు చేరుకుంది. మధ్యాహ్నం 3 గంటల సమయానికి 24.10 అడుగులకు చేరుకోగా సాయంత్రం 6 గంటల సమయానికి 25.8 అడుగులకు చేరుకుంది. అదేవిధంగా రాత్రి 8 గంటల సమయానికి 26.7 అడుగుల ఎత్తులో గోదావరి నీటి ప్రవాహం సాగుతుంది. దీంతో అధికార యంత్రాంగం ముందునుంచే గోదావరి నదీ సవాళ్ళను ఎదుర్కొనేందుకు సన్నద్ధమవుతున్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని అప్రమత్తమవుతున్నారు.గతంలో గోదావరి నీటి ప్రవాహానికి కరకట్ట వెడల్పు కొంచెం తగ్గిందనే అంచనాకు వచ్చారు. దీంతో మరలా గోదావరి వరద ప్రవాహనికి కరకట్ట వద్ద గండ్లు వంటివి పడకుండా 21వేల ఇసుక మూటలను సిద్ధం చేశారు. స్లూయిస్‌లు లీకేజీ అవ్వకుండా ముందు నుంచి మరమ్మత్తు పనులను ఇరిగేషన్ అధికారులు నిర్వహిస్తున్నారు. గోదావరి నదీ పరివాహక ప్రాంత ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నారు. అకస్మికంగా గోదావరి వరద పెరిగితే నది పరివాహక ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించేందుకు ప్రణాళికలను సైతం సిద్ధం చేశారు.

# నేరాలు-దారుణాలు

## విద్యలో అత్యుత్తమ ఫలితాలు సాధించాలి

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



విద్యార్థులు విద్యలో రాణిస్తూ అత్యుత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా అదనపు కలెక్టర్‌పింకేష్‌కుమార్ తెలిపారు. గురువారం అదనపు కలెక్టర్ స్టేషన్‌ఘన్పూర్‌లోని మైనార్టీ గురుకుల పాఠశాల, కళాశాలను, ప్రభుత్వ జూనియర్ కళాశాలను సంబంధిత అధికారులతో సందర్శించి నిర్వహణ తీరును పరిశీలించారు.తొలుత మైనారిటీ గురుకుల పాఠశాల కళాశాల విద్యార్థినులతో మొక్కలునాటిన అనంతరం విద్యార్థినులతో కలిసి భోజనం చేశారు. అనంతరం తరగతి గదులను సందర్శించి విద్యార్థినులతో మాట్లాడారు. విద్యలో ఇష్టపడి చదవాలన్నారు. క్రమశిక్షణ అలవర్చుకొని ప్రణాళికతో లక్ష్యం సాధించేందుకు ఉత్తమఫలితాలు సాధించాలన్నారు. పాఠ్యపుస్తకాల గదిని పరిశీలించి పాఠ్యపుస్తకాలు నోటు పుస్తకాలను పంపిణీ రిజిస్టర్ను పరిశీలించారు. భోజనశాలను సందర్శించి సదుపాయాలను పరిశీలించారు. ప్రభుత్వజూనియర్ కళాశాలలో మొక్కలు నాటారు. కళాశాల మరమ్మత్తు పనులను అడిగి తెలుసుకుంటూ సత్వరమే చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మున్సిపాలిటీని సందర్శించి రిజిస్టర్‌లను పరిశీలించి కార్యకలాపాలను అడిగి తెలుసుకున్నారు. పారిశుధ్య మెరుగుపరచాలన్నారు. సీజనల్ వ్యాధులపట్ల అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని పర్యవేక్షణ చేస్తూ సిబ్బందిని అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ సంక్షేమ అధికారి విక్రమ్‌కుమార్, జిల్లా ఇంటర్ విద్య అధికారి జితేందర్ రెడ్డి, ప్రిన్సిపల్ మాధవి లత, మున్సిపల్ కమిషనర్ రవీందర్, ఇతర అధికారులు, సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## పాలకుర్తి స్టేషన్లో యువకుడిపై కేసు నమోదు

*పాలకుర్తి, జూలై 10 ప్రభాతవార్త:*

మాయ మాటలు చెప్పి ఓ మైనర్ బాలికను ఓ ప్రబుద్ధుడు గర్భవతిని చేసిన సంఘటన జనగామ జిల్లా పాలకుర్తి మండలం లోని తీగరం గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. పోలీసులు నిందితుడిని అదుపులో తీసుకొని పోక్సు కేసు నమోదు చేశారు. పోలీసులు, గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. అదే గ్రామానికి చెందిన ఓ యువకుడు మైనర్ బాలికతో కొన్ని నెలలుగా ప్రేమాయణం కొనసాగించారు. కల్లి బొల్లు కబుర్లతో మాయమాటలు చెప్పి లోబర్చుకున్నాడు. చివరకు ఆ బాలిక గర్భం దాల్చ్చిడి . గర్భవతి కావడంతో యువకుడు ఎలాగైనా తప్పించుకోవాలని పన్నాగం పన్నాడు. తన మీదికి రావద్దని గర్భవిచ్చిందం కు సంబంధించిన ఔషధాలు ఇచ్చాడు. బాలికకు తీవ్రమైన రక్తస్రావం కావడంతో జరిగిన విషయం తల్లిదండ్రులకు చెప్పింది. విషయం తెలుసుకుని కంగుతిన్న తల్లిదండ్రులు పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేశారు. విషయం బయటకు సామాజిక మాధ్యమాల తో వచ్చింది. పోలీసులు పోక్ షో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు.

## ప్రధానోపాధ్యాయులకు సన్మానం

*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 10 :*

బీజేపీ రాష్ట్రశాఖ పిలుపుమేరకు మణుగూరు మండలశాఖ ఆధ్వర్యంలో గురువారం గురుపౌర్ణమి సందర్భంగా మణుగూరు బాపూజీనగర్‌లోని ఎంపీపీఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇ.బ్రహ్మయ్య, బి.విజయలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్రకార్యవర్గ సభ్యులు జంపన సీతారామరాజు, పట్టా భిక్షపతి, కమసాని వీరమధుసూదన్, రామకృష్ణ, నర్సింహారావు, అఖిల్, అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కాటారం వార్త

# లింకులు లేకుండా యూరియాను పంపించే ఏర్పాటు చేయాలి

**మహదేవపూర్ ఏడిఏకు విన్నవించిన అగ్రి డీలర్ వెల్ఫేర్ కమిటీ**

కాటారం, జూలై 10, ప్రభాతవార్త

ఎటువంటి అదనపు ఖర్చులు, లింకులు లేకుండా యూరియాను పంపించే ఏర్పాటు చేయాలని మహదేవపూర్ ఏడిఏ శ్రీపాల్ కు జయశంకర్ భూపాలపల్లి జిల్లా అగ్రి డీలర్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..స్వయం ఉపాధి సృష్టించుకుని రైతుసేవార్థం ఎన్నో సంవత్సరాల నుండి యూరియా అమ్ముతున్నామని అగ్రి డీలర్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం యూనియన్ పై నియంత్రణ విధించిన సందర్భాన్ని అడ్డం పెట్టుకొని మాకు



సప్లై చేసే కంపెనీలు యూరియాకు బయోగులుకులు వివిధ లింకు ప్రొడక్ట్ లను బలవంతంగా అంటగడుతూ, స్టాక్ పాయింట్ నుండి డెలివరీ పాయింట్ వరకు లారీ కిరాయిలు మాతో కట్టిస్తున్నందున ఒక్కొక్క యూరియా బస్తా పై అదనపు ఖర్చు 60 రూపాయలు వస్తుందన్నారు. వ్యవసాయ శాఖ నిబంధనల ప్రకారం రూ.266 మించి అమ్మకూడదని, ఈ క్రమంలో రైతుల ఆగ్రహానికి గురవుతూ తీవ్ర ఆవేదనతో విజ్ఞాపన చేసినట్లు తెలిపారు. కావున క్షేత్రస్థాయిలో పరిశీలించి, ప్రభుత్వానికి నివేదించి ఎటువంటి అదనపు ఖర్చులు, లింకులు లేకుండా యూరియాను పంపించే ఏర్పాటు చేయాలని ఏడిఏ కు విన్నవించినట్లు తెలిపారు. వినతి పత్రం సమర్పించిన వారిలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా అగ్రి డీలర్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కట్కమ్ అశోక్, కాటారం మండల అధ్యక్షులు కవ్వాల చంద్ర శేఖర్, మహాముత్తారం మండల అధ్యక్షులు గట్టు సమ్మయ్య, దోమ భాస్కర్, వెంకటరెడ్డి, గట్టు రమేష్, ఒడెలు, క్రాంతి, సంపత్, నరేందర్, ఒడెలు, తిరుపతి, డీలర్లు ఉన్నారు.

## విద్యుత్ షాక్ తో లేగదూడ మృతి

కాళేశ్వరం, జూలై 10, ప్రభాతవార్త



మహదేవపూర్ మండలం కాళేశ్వరంలో గురువారం రోజు తెల్లవారు జామున మేకల మహేష్ కు చెందిన లేగదూడ కాళేశ్వరంలోని సబ్ స్టేషన్ వద్ద విద్యుత్ షాక్ తగిలి చనిపోవడం జరిగిందని మహేష్ తెలిపారు మరణించిన లేగదూడ విలువ సుమారు 30 వేల వరకు ఉంటుందని అధికారులు స్పందించి నష్టపరిహారం అందేలా చూడాలని బాధితుడు కోరారు

## ఘనంగా దత్తాత్రేయ ఆలయంలో గురు పౌర్ణమి వేడుకలు

**పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీను బాబు**

కాటారం, జూలై 10, ప్రభాతవార్త



గురు పౌర్ణమి సందర్భంగా కాటారం మండలం ధన్వాడ గ్రామంలో శ్రీ దత్తాత్రేయ స్వామి ఆలయంలో దత్తాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీనుబాబు దంపతులు పాల్గొని స్వామి వారికి అభిషేకం, సహస్ర నామ అర్చన, మంగళ హారతి,మంత్ర పుష్పం,తీర్థ ప్రసాద వితరణ,నిర్వహించారు. రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకున్నట్లు శ్రీనుబాబు తెలిపారు. అనంతరం వేద పండితుల ఆశీర్వచనం తీసుకున్నారు. శ్రీపాద వల్లభుడైన దత్తాత్రేయ స్వామి వారి ఆలయ క్షేత్రంలో ప్రత్యేక భజనలతోపాటు అన్నదానం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

## అమ్మవార్లకు ప్రత్యేక అలంకరణ

కాళేశ్వరం, జూలై 10, ప్రభాతవార్త



మహదేవపూర్ మండలం కాళేశ్వరం శ్రీకాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారి దేవస్థానంలో ఆషాఢ శుద్ధ పౌర్ణమి సందర్భంగా సరస్వతి, శుభానందదేవి అమ్మవార్లకు వివిధ రకాల కూరగాయలతో ఆలయ అధికారులు అలంకరించారు శాకాంబరి రూపంలో కొలువైనటువంటి సరస్వతి దేవి,శుభానంద దేవి,అమ్మవార్లను భక్తులు దర్శించుకొని పూజలు నిర్వహించారు

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన వెంకటేష్ గౌడ్

చిట్యాల, జూలై 10 ప్రభాతవార్త:



బిజెపి నూతన రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావును. చిట్యాల మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ నాయకులతో కలిసి గురువారం హైదరాబాదులో మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సన్మానం చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలని, అత్యధిక స్థానాలను కైవసం చేసుకోవాలని రాష్ట్ర అధ్యక్షుడు సూచించినట్లుగా మండల అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్ తెలిపారు.

## కాళేశ్వరం వద్ద క్రమంగా పెరుగుతున్న ప్రాణహిత ఉధృతి

**నీట మునిగిన జ్ఞాన దీపాలు**

**గోదావరి పుష్కర ఘాట్ ల వద్ద 9.990 మీటర్ల ఎత్తులో ఉధృతంగా ప్రవహిస్తున్న వరద ప్రవాహం**

**మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజ్ 85 గేట్లు ఎత్తి 5,50,090 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల**

కాళేశ్వరం, జూలై 10, ప్రభాతవార్త





జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం ఎగువన కురుస్తున్న భారీ వర్షాలతో వరద నీరు వచ్చి చేరుతుండడంతో త్రివేణి సంగమం వద్ద గోదావరి ఉధృతంగా ప్రవహిస్తుంది సరస్వతి ఘాట్ వద్ద వరద ఉధృతికి జ్ఞాన దీపాలు నీట మునిగాయి ప్రధాన ఘాటును తాకుతూ 10 మీటర్ల ఎత్తులో నీరు ప్రవహిస్తుండడంతో మేడిగడ్డ వద్ద లక్ష్మీ బ్యారేజీ జలకలను సంతరించుకుంది లక్ష్మీ బ్యారేజ్ వద్ద ఏడవ బ్లాక్ లోని పియర్స్ కుంగిపోవడంతో నీటి నిలువ 16.17 టీఎంసీల సామర్థ్యం ఉండడంతో 85 గేట్లు ఎత్తి 5,50,090 క్యూసెక్కుల నీటిని అధికారులు దిగువకు వదులుతున్నారు.

## ఆలయ ముఖ్య అర్చకుడిగా పదోన్నతి

కాళేశ్వరం, జూలై 10, ప్రభాతవార్త

మహదేవపూర్ మండలం కాళేశ్వరం శ్రీరామాలయంలో అర్చకుడిగా విధులు నిర్వహిస్తున్న ఆరుట్ల రామాచారికి దేవాదాయ శాఖ ఉత్తర్వుల మేరకు గురువారం ముఖ్య అర్చకుడిగా పదోన్నతి కల్పిస్తున్నట్లు ఈవో మహేష్ తెలిపారు. ఈ మేరకు ఇందుకు సంబంధించిన పత్రాన్ని అర్చకుడు ఆరుట్ల రామాచారికి కాళేశ్వరం దేవస్థానం ఈవో మహేష్ అందజేశారు ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ శ్రీనివాస్,గౌడ్ ఉప ప్రధాన అర్చకులు నగేష్ శర్మ పాల్గొన్నారు



## మృతురాలి కుటుంబానికి మోపా పరామర్శ

దుగ్గొండి, జూలై 10, ప్రభాతవార్త



మండలంలోని తిమ్మంపేట గ్రామానికి చెందిన దందులక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. మృతురాలి కుటుంబాన్ని కుమారుడు దందు చిరంజీవిని మోపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్ రాష్ట్ర జిల్లా కమిటి ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాలవ ఏసి నివాళ్లర్పించి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలా మృతిచెందారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. కుటుంబానికి మనోధైర్యం కల్పించారు. అండదండగా ఉంటూ సేవలు అందిస్తామన్నారు. ఈ పరామర్శలో రాష్ట్ర గౌరవ సలహాదారుడు పులి ప్రభాకర్, ఉపాధ్యక్షులు పొన్నం రాజు, మోపా రాష్ట్ర కార్యదర్శి నీరటి రాజు, సింగారపు రామకృష్ణ, జిల్లా అధ్యక్షులు రవీందర్, దుగ్గొండి మండల అధ్యక్షుడు ఒరుగంటి తిరుపతి, పిట్టల కుమార్, దందు తిరుపతి, సుధాకర్, రాజేందర్, దందు శ్రీనివాస్, నిరంజన్, నాగరాజు, దందు రవి, దందు నర్సయ్య, దందు రాజు, జటబోయిన ప్రభాకర్, గాలి సంపత్, దందు సారంగం తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర

చిట్యాల, జూలై 10 ప్రభాతవార్త:



మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మృతుల కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి గురువారం పరామర్శించారు. జూకల్ గ్రామానికి మృతురాలు చెందిన భాష బోయిన మల్లమ్మ, ముచ్చినిపర్తి గ్రామానికి చెందిన మృతురాలు తూముల నర్సమ్మ, జడల్ పేట గ్రామానికి చెందిన మృతుడు మూల ఆది రెడ్డి, కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు. అలాగే దూత్పల్లి గ్రామానికి చెందిన బి ఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు రాజగోపాలరావు రోడ్డు ప్రమాదంలో గాయపడగా బాధితుని పరమాశించి మనోధైర్యాన్ని ఇచ్చారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు అల్లం రవీందర్, మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్ట సురేష్ బాబు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అధికారం కోసం పార్టీలు ఫిరాయించి సీఎం అయిన రేవంత్ రెడ్డి

*జూలై 10, ప్రభాత వార్త, హన్మకొండ టౌన్*

:అధికారం కోసం పార్టీలు మార్చి రేవంత్ రెడ్డి సీఎం అయ్యాడని శాసనమండలి ప్రతిపక్ష నేత, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనా చారి మీడియా తో మాట్లాడుతూ అన్నారు. గురువారం బాలసముద్రంలోని బిఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ రాజకీయాల్లో అనేకమంది ముఖ్యమంత్రులను చూసిన తర్వాత ఈ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని చూస్తే మూడు విషయాలు గుర్తు వస్తాయి.. ఒకటి మాట మార్చడం, రెండు మడమ తిప్పడం, మూడు ఏమార్చడమే నీతి, రీతిగా మారింది.రాష్ట్ర గౌరవం పెంచడం కోసం ప్రజలు ఎన్నుకుంటే, ఎదుటి వారిని చులకన చేసే వ్యాధితో సీఎం బాధ పడుతున్నారు.ప్రజా సమస్యలపై చర్చించడానికి ఏడాదిలో వంద రోజులు అసెంబ్లీ సమావేశాలు పెట్టాలని అన్నారు.తెలంగాణ ఏర్పాటు లో



కేసీఆర్ పాత్ర ను కోమటి రెడ్డి వక్రీకరిస్తున్నారు, కేసీఆర్ లేకుంటే రాష్ట్ర వచ్చేది కాదు.రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన ఆటకెక్కింది, సీఎం ఢిల్లీ ప్రదర్శన లు చేస్తూ తెలంగాణ ఆత్మ గౌరవం తాకట్టు పెడుతున్నారు.మంత్రి వర్గ విస్తరణ, ముడుపులు ఇవ్వడానికి ఢిల్లీ కి పోతున్నాడు.యూరియా కోసం రైతు లు ఎదురు చూస్తున్నారు, రైతాంగ సమస్య ల పరిష్కారం కోసం బీఆర్ఎస్ అనేక కార్యక్రమాలు చేపట్టింది,




## వరంగల్ ఇగ్నో లో ప్రవేశాలకు చివరి తేదీ జూలై 15

*ప్రభాతవార్త విద్యా విభాగం హనుమకొండ జూలై 10 :*

స్థానిక లాల్ బహదూర్ కళాశాలలోని ఇందిరా గాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్సిటీ ( ఇగ్నో) జూలై 2025 సెషన్ కు సంబంధించిన నూతన ప్రవేశాలలో వివిధ మాస్టర్, బ్యాచిలర్ డిగ్రీ, పి.జి. డిప్లొమా,డిప్లొమా మరియు సర్టిఫికెట్ ప్రోగ్రాములకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఇగ్నో హైద్రాబాద్ రీజనల్ సెంటర్ అసిస్టెంట్ రీజనల్ డైరెక్టర్ డాక్టర్.రాజు బోళ్ల, కళాశాల ప్రిన్సిపాల్ డా. అరుణా డి.హెచ్. రావు, ఇగ్నో స్టడీ సెంటర్ కో ఆర్డినేటర్ యస్.వి.రమణా రెడ్డిలు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు.గురువారం ఇగ్నో టర్మ్ ఎండ్ పరీక్షల నిర్వహణ తీరును డాక్టర్.రాజు పర్యవేక్షి ంచి,సంతృప్తి వ్యక్తం చేశారు. కొత్త ప్రవేశాల కోసం అభ్యర్థులు జూలై 15వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసు కోవాలని తెలిపారు. మరిన్ని వివరాలకు అభ్యర్థులు 98493 81085 నెంబర్ లో లేదా వెబ్ సైట్ చూడాలని కోరారు.

## కాజీపేట ఆర్ఓబి పనులను త్వరగా పూర్తి చేయాలి

*ప్రభాతవార్త సుబేదారి:*

కాజీపేట ఆర్ఓబి నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులను ఆదేశించారు. గురువారం కాజీపేట ఫాతిమా నగర్ సమీపంలో కొనసాగుతున్న ఆర్ఓబి నిర్మాణ పనుల పురోగతిని అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఇప్పటివరకు పూర్తయిన ఆర్ఓబి నిర్మాణ పనులను, ఇంకా పూర్తి చేయాల్సిన పనులను గురించి ఆర్ అండ్ బి శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సురేష్ బాబును కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. 72 మీటర్ల బోస్ట్రింగ్ గడ్డర్స్ ఒకవైపు పూర్తయిందని, మరొకవైపు పనులు పురోగతిలో ఉన్నాయని ఈఈ సురేష్ బాబు కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ



శబరీష్ మాట్లాడుతూ ఆర్ఓబి పనులను మరింత వేగవంతం చేయాలన్నారు. ఆర్ఓబి నిర్మాణ పనులు పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.

## శ్రీ ధర్మ వ్యాధుడి విగ్రహ ప్రతిష్ట లో పాల్గొన్న ఎంపీ కడియం కావ్య

*ప్రభాతవార్త సుబేదారి:*

ఆరెకటికల అభివృద్ధికి కృషి చేస్తామని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. అలంకార్ జంక్షన్ 11వ డివిజన్ లో ఆరె కటిక గురువు శ్రీ శ్రీ శ్రీ ధర్మ వ్యాధుడి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్యఅతిథిగా హాజరై విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీ డా.కడియం కావ్య మాట్లాడుతూ.... ఐకమత్యంగా ఉంటేనే ఏదైనా సాధించవచ్చని అన్నారు. ఆరెకటికలు ఐకమత్యంగా ఉండి వారి సంఘం బలోపేతానికి కృషి చేయాలన్నారు. ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తున్నదని తెలిపారు. ఆరెకటికలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలన్నారు. ఆరె సంఘం సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎంపీ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ దేవరకొండ విజయలక్ష్మి సురేందర్, మాజీ కార్పొరేటర్ మిరియాల్కర్ దేవేందర్, విష్ణువర్ధన్, ఉమ్మడి వరంగల్ జిల్లా ఆరెకటిక సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు వరంగల్ I డిపోలో డయల్ యువర్ డిఎం ప్రోగ్రాం

*జూలై 10, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*

:టి.జి.ఎస్.ఆర్.టి.సి వరంగల్1 డిపో లో ప్రయాణికుల సౌకర్యార్థం నేడు అనగా 11.07.2025 శుక్ర వారం రోజున డయల్ యువర్ డి.ఎం కార్యక్రమము నిర్వహించనున్నట్లు డిపో మేనేజర్ పి. అర్పిత ఒక ప్రకటనలో తెలిపారు. 11. 07.2025 న శుక్ర వారం సాయంత్రం నాలుగు గంటల నుండి 5 గంటల వరకు 9959226047 ఫోన్ నంబరుకు సంప్రదించాలని కోరారు. ముఖ్యంగాహైదరాబాద్, నిజామాబాద్, సిద్దిపేట, పాలకుర్తి, తరిగొప్పుల రూట్లలో ప్రయాణించే ప్రయాణికులు ఈ కార్యక్రమము లో పాల్గొని తమ సలహాలు, సూచనలు తెలియచేజేయవలసిందిగా డిపో మేనేజర్ కోరారు . ఇట్టి రూట్లలో ఏమైనా సమస్యలు ఉంటె రేపు 11.07.2025 న శుక్ర వారం సాయంత్రం 4 గంటల నుండి 5 గంటల వరకు నేరుగా 9959226047 ఫోనులో సంప్రదించాలని కోరారు.



## విహారయాత్రకు వరంగల్ 2 డిపో నుండి స్పెషల్ బస్సు

### వరంగల్ 2 డిపో మేనేజర్ ఎం. రవిచందర్

*జూలై 10, ప్రభాత వార్త, హన్మకొండ టౌన్ :*

ఖతెలంగాణ రోడ్డు రవాణా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వి. సజ్జనార్ ఆదేశాల ప్రకారం విహార యాత్ర ప్రయాణికుల కోసం వరంగల్ 2 డిపో నుండి ప్రత్యేక బస్సు ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ ఎం. రవిచందర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ టూర్ ప్యాకేజీ లో భాగంగా రామప్ప, మల్లూరు, బోగత జలపాతం తదితర ప్రాంతాలకు ఎక్స్‌ప్రెస్ బస్సు ద్వారా ఉదయం హన్మకొండ బస్టాండ్ నుండి 5 గంటలకు బయలుదేరి అదే రోజు రాత్రి తొమ్మిది గంటల వరకు హనుమకొండ చేరుకుంటుందని డిపో మేనేజర్ రవిచందర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఒక్కొక్కరికి సందర్శనకు 550 రూపాయలు, అలాగే హాఫ్ టికెట్ 350 రూపాయలుగా ధర నిర్మించినట్లు తెలిపారు. యాత్రకు వెళ్ళే ప్రయాణికులు తమ తమ కుటుంబ సభ్యులతో, బంధుమిత్రులతో ఒకరోజు ఆనందంగా గడపడానికి ఇట్టి సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఇట్టి విషయమై సలహాలు సంప్రదింపులు సూచనల కొరకు అలాగే వారి సీటు రిజర్వేషన్ కొరకు 98668 32734 నెంబర్ కు కాల్ చేసి సంప్రదించవలసిందిగా వరంగల్ 2 డిపో మేనేజర్ ఎం. రవిచందర్ ఒక ప్రకటనలో తెలియజేశారు.



## విద్యుత్ సరఫరా నిలిపివేత

*అడ్డగూడూరు, జూలై 10 ప్రభాతవార్త:*

బుజిలాపురంలోని 132/33 కేవీ సబ్ స్టేషన్ మరమ్మత్తుల కారణంగా అడ్డగూడూరు మండల పరిధిలోని అన్ని గ్రామాలకు శుక్రవారం ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు త్రీ పేజ్ విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ ఉమా తెలియజేశారు.

## ఆర్టిజన్ కార్మికుల సమ్మెను జయప్రదం చేయండి

*రామన్నపేట, జూలై 10 ప్రభాతవార్త*

ఈ నెల 14 నుంచి చేపట్టనున్న విద్యుత్ ఆర్టిజన్ కార్మికుల సమ్మెను జయప్రదం చేయాలని ఆర్టిజన్ కార్మికులు బత్తిని కర్ణ, చిన్నారావు, గోలి కృష్ణ, కిషన్, ఎండి. ఆస్లాం, అర్షద్ బెగ్ లు పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్లో సమ్మె గోడపత్రికను వారు ఆవిష్కరించి మాట్లాడారు. ఒకే వ్యవస్థలో రెండు రూల్స్ తీసుకురావడం అన్యాయమని, స్టాండింగ్ ఆర్డర్స్ ను రద్దు చేసి వెంటనే ఏపీఎస్ఈబి రూల్స్ వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కన్వర్షన్ అనేది ఉద్యోగ భద్రత, ఆత్మగౌరవానికి సంబంధించిన అత్యంత కీలకమైన డిమాండ్ అని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఆర్టిజన్ అని ఓ ముద్దు పేరు పెట్టి కార్మికులను నట్టేట ముంచి పోయిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఆర్టిజన్ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. యూనియన్లతో సంబంధం లేకుండా సమ్మెలో ప్రతీ ఒక్క ఆర్టిజన్ కార్మికుడు పాల్గొని జయప్రదం చేయాలన్నారు.



## నూతన డిఎం ను మర్యాదపూర్వకంగా కలిసిన టీఎంయూ రీజినల్, డిపో కమిటీ నాయకులు

*జూలై 10, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*

:ఇటీవల డిపో మేనేజర్ల బదిలీల్లో భాగంగా పరకాల డిపో నుండి వరంగల్ 2 డిపో కి డిపో మేనేజర్ గా బదిలీ అయిన ఎం. రవిచందర్ గురువారం వరంగల్ టు డిపో మేనేజర్ గా చార్జి తీసుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ మజ్దూర్ యూనియన్ రీజినల్ కార్యదర్శి సి.హెచ్. జితేందర్ రెడ్డి, రీజినల్ చైర్మన్ చొల్లేటి కిరణ్, రీజినల్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్.వి.గోపాల్



లతోపాటు డిపో నాయకులు మూడు రమేష్, పి. పి. రాములు, జి. సంతోష్, పాష లు డిపో మేనేజర్ ఎం. రవిచందర్ ను శాలువాలు, బొకేలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ ఎం. రవిచందర్ మాట్లాడుతూ డిపో అభివృద్ధికి తమ పూర్తి సహాయ సహకారాలు అందించాలని టీఎంయూ నాయకుల ను కోరారు.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

*భువనగిరి రూరల్ జూలై 10 ప్రభాతవార్త*

:భువనగిరి పట్టణంలో స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి లు గురువారం పలు వార్డులలో పర్యటించి హెచ్ఎండీఏ నిధులతో మంజూరైన పలు అభివృద్ధి కార్యక్రమాలకు వార్డుల వారీగా .9వ వార్డు సింగన్న గూడెంలో మంజూరైన 50లక్షలతో,10,26 వార్డు బహార్ పేట, హౌసింగ్ బోర్డ్ కాలనీలలో 50లక్షలతో,8వ వార్డులో 27.5 లక్షలతో,28వ వార్డులో మంజూరైన 10.5 లక్షలతో సిసి డ్రైనేజ్‌ల నిర్మాణ పనులు వేగంగా పనులు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ లు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# ప్రశ్నిస్తే జైలు పాలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**సిరికొండ బలరాం,బిజెపి ములుగు జిల్లా అధ్యక్షులు.**

**మంత్రి కనుసైగల్లో పోలీస్ యంత్రాంగం...?**

**గిరిజనులకు ఇచ్చిన హామీలను నెరవేర్చని..ప్రభుత్వం**



*ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో,ప్రభాత వార్త:* ప్రభుత్వం పై ప్రశ్నిస్తే జైలుకు పంపుతున్నారని బిజెపి ములుగు జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం అన్నారు.గత సంవత్సరం ఎస్టీ మోర్చా ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి చేస్తే కేసులు పెట్టి జైలుకు పంపారన్నారు.ఈ సందర్భంగా మ గురువారం జిల్లా కోర్టులో హాజరుకావడం జరిగిందన్నారు. అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా మేనిఫెస్టోలో ఇచ్చిన గిరిజన డిక్లరేషన్ హామీలను అమలు చేయాలని గిరిజన మోర్చా ఆధ్వర్యంలో గిరిజనుల పక్షాన భారతీయ జనతా పార్టీ నిలబడి యుద్ధం చేసి కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించిన ప్రయత్నంలో పోలీస్ శాఖ అధికారులు కాంగ్రెస్ ప్రభుత్వం కలిసి ప్రజల పక్షాన నిలబడినందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఈరోజు కోర్టు పాలు చేస్తుందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చని ప్రభుత్వం ఎందుకు అని అన్నారు.మీరు ఇచ్చిన డిక్లరేషన్ హామీలు నెరవేర్చమని మిమ్మలను అడిగినందుకు ఈరోజు కేసులు పెట్టి కోర్టులకు హాజరు పరుస్తున్నారన్నారు. ములుగు జిల్లాలో ధర్నాలు రాస్తారోకోలు చేస్తే బిజెపి కార్యకర్తలపై కేసులు బనాయించే విధంగా స్థానిక మంత్రివర్యులు సీతక్క చేస్తున్నారని అన్నారు . పోలీస్ శాఖ కేసులు పెట్టాలన్న సెక్షన్లు పెట్టాలన్న సీతక్క అనుమతి లేనిది ఏ పని చేయరన్నారు. గతంలో ఇదే సీతక్క ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు రాష్ట్రంలో ఉన్న సీఎంను ఇచ్చిన హామీల గురించి ప్రశ్నించిన ఘనత నీది కాదా...? ఈరోజు నీకు ఒక న్యాయం మాకు ఒక న్యాయమా... కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయమని బిజెపి కార్యకర్తలు రోడ్ల మీదికి వచ్చి ధర్నాలు చేస్తే కేసులు పెట్టి జైలుకు పంపిస్తున్నారన్నారు..కాంగ్రెస్ ప్రభుత్వం ప్రశ్నించే గొంతుకను ముస్తున్నదే తప్ప ప్రజలకు అభివృద్ధి చేద్దామనే సోయి లేకుండా పోయిందన్నారు. బీజేపీ నాయకుల గొంతును ఇంకా ఎన్ని రోజులు నొక్కుతారో చూస్తాంఅన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు మిమ్మలను నిద్రపోనియ్యమని హెచ్చరించారు. సీతక్కకు ఇప్పటివరకు ములుగు అసెంబ్లీ మొత్తం 50 శాతం వ్యతిరేకంగా ప్రజలు ఉన్నారని ఇందిరమ్మ ఇండ్ల విషయంలో అసలైన లబ్ధిదారులకు రాకుండా వదెకరాల ఉన్న భూస్వామి కి ఇందిరమ్మ ఇళ్ళు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వందన్నారు. ఇందిరమ్మ ఇండ్లు అంటే ఒక్క కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకే మాత్రమే వస్తాయని పేద ప్రజలకు ఇందిరమ్మ ఇళ్ల రావని కాంగ్రెస్ నాయకులను చూస్తే అర్థమవు తుందన్నారు. ఇదే ముఖ్యమంత్రి సమ్మక్క సారలమ్మ సాక్షి గా గిరిజనుల అభివృద్ధి ధ్యేయంగా ఆదివాసులకు సంక్షేమానికి తోడ్పడతానని చెప్పి.. ఈరోజు గద్దెక్కిన తర్వాత గిరిజనులకు ఇచ్చిన హామీలు నెరవేర్చని ప్రభుత్వం ఎందుకన్నారు.ఆదివాసి బిడ్డ సీతక్కకు మంత్రి పదవి ఇస్తే గిరిజనులు అభివృద్ధి అయినట్లేనా సీఎం రేవంత్ రెడ్డి అని అన్నారు . కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన గ్యారంటీలను హామీలను వెంటనే నెరవేర్చాలని లేకుంటే రాబోయే రోజులలో బిజెపి ఆధ్వర్యంలో మంత్రి సీతక్కను ములుగులో అడుగుపెట్టే పరిస్థితి ఉండదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జినుకల కృష్ణకర్ రావు అడపా బిక్షపతి, సీనియర్ నాయకులు కారుపోతుల యాదగిరి గాదం కుమారస్వామి ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు వావిలాల జనార్దన్,జిల్లా నాయకులు గాడిచర్ల.రాజశేఖర్,పెద్ది.జగపతి, కందకట్ల. రమేష్, లొట్టపిట్ట. అజిత్, మేరు. కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ ,నోట్ పుస్తకాలు పంపిణీ

**గ్రేస్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు చేయూత..**



*ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో(వెంకటాపురం),ప్రభాత వార్త:* గ్రేస్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు చేయూత అందించారు.వెంకటాపురం మండలంలోని జెల్ల కాలనీ, టేకులబోరు, మంగవాయి, ముక్కునురుపాలెం, రామచంద్రపురం, మొర్రవాని గూడెం, ఆలూబక, బర్లగొంద ఎదిర గ్రామాలలోని జి.యస్.యస్ చైల్డ్ కేర్ సెంటర్లో సుమారు 800 మంది నిరు పేద విద్యార్థిని విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, నోట్ పుస్తకాలు , పలకలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఉపాధ్యాయులు దిలీప్ మాట్లాడారు. నిరుపేద విద్యార్థిని విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ చేయడం చాలా సంతోషకరమని ఇటువంటి సహాయాన్ని అందిస్తున్నటువంటి గ్రేస్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు . మారుమూల గిరిజన గ్రామాలలో పేద పిల్లలకు సహాయం చేయడానికి స్వచ్ఛంద సేవా సంస్థ ముందుకు రావడం అభినందనీయమనీ, సంస్థ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. స్వచ్ఛంద సంస్థ సిబ్బంది మురళీకృష్ణారెడ్డి, సతీష్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, జి.యస్.యస్ చైల్డ్ కేర్ సెంటర్ సిబ్బంది ముర్రం రాజేష్, ముర్రం రజిని , పున్నాం ఆంజనేయులు, జయ రాజు, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రవేటు పాఠశాలల్లో అధిక ఫీజులు నియంత్రించాలి...

**గోండ్వాన సంక్షేమ పరిషత్ విద్య హక్కు చట్టం నిబంధనలు పాటించని ప్రవేటు పాఠశాలలు..**

**ప్రైవేట్ పాఠశాల లైసెన్స్ రద్దు చేయాలి...పూనెం సాయి**



**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో(వెంకటాపురం),ప్రభాత వార్త:** ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజులను నియంత్రించాలని గోండ్వాన సంక్షేమ పరిషత్ నాయకులు డిమాండ్ చేశారు.బుధవారం మండల విద్యా అధికారి జివివి సత్యనారాయణ కు ప్రవేటు పాఠశాలల అధిక ఫీజుల సమస్య పై మెమోరాండం ఇచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి, జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్ మాట్లాడారు .విద్యాహక్కు చట్టాన్ని పూర్తిగా అమలు చేయకపోవడంతో ప్రైవేట్ స్కూలు యాజమాన్యం మితిమీరిన ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు.అధిక ఫీజులను అరికట్టాలని, స్కూల్లో యూనిఫామ్స్ ,బుక్స్ అత్యధిక ధరలకు అమ్ముకుండా చూడాలన్నారు. ప్రైవేట్ స్కూళ్లలో సరియైన వసతులు లేవని,ఈ విషయంలో ఎంఈఓ, డిఈఓ పూర్తి పర్యవేక్షణ చేసి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేయాలని డిమాండ్ చేశారు. విద్య హక్కు చట్టం నిబంధనలు పాటించని ప్రైవేట్ పాఠశాల లైసెన్స్ రద్దు చేయాలని కోరారు.ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వమే ఉచిత బస్ సౌకర్యం కల్పించాలని,ప్రభుత్వ స్కూళ్లను కాపాడుకోవాల్సిన బాధ్యత విద్యా శాఖ అధికారుల మీద ఉందని గుర్తు చేశారు.విద్యార్థులకు న్యాయం చేయాలని అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో జి ఎస్ పి మండల నాయకులు పర్శిక అనిల్ ఉన్నారు.

# సాయిసన్నిధిలో ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

**చింతపల్లి,10జూలై,ప్రభాతవార్త:** చింతపల్లి మండల కేంద్రంలోని శిరిడి సాయినాథుని దేవాలయంలో గురుపూర్ణిమ సందర్భంగా గురువారం భక్తులతో కిటకిటలతాడింది. సాయిసన్నిధి దేవాలయం హైద్రాబాద్, నాగార్జునసాగర్ రాష్ట్ర రహదారి పక్కనే ఉండటంతో తెలంగాణ రాష్ట్రంతోపాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన భక్తులు సాయినాధుని వేల సంఖ్యలో దర్శించుకుని ప్రత్యేకపూజలు చేశారు. గురుపూర్ణిమ సందర్భంగా ఆలయంలో కోటి పుష్పార్చన కనుల పండగగా కొనసాగింది.కోటి మల్లేపూలతో,సాయినాధునికి ప్రత్యేక అభిషేకం కార్యక్రమాలను నిర్వహించారు.వివిధ ప్రాంతాలనుండి వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ అన్నదాన కార్యక్రమం నిర్వహించగా, ఈ కార్యక్రమంలో ఆలయకమిటీ చైర్మన్ మంచికంటి ధనుంజయ,కొమిరిశెట్టి వెంకటయ్య, ఊరె కృష్ణయ్య,కుంభం పుల్లారెడ్డి,శ్రీనివాస్, పాల్గొన్నారు.




# ఇసుక లారీలు రోడ్లపై నిలిపితే కఠిన చర్యలు.

*ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో(వెంకటాపురం) ప్రభాతవార్త,*



వెంకటాపురం మండలంలోని యాకన్న గూడెం బ్రిడ్జి వద్ద ఇసుక లారీల వలన ట్రాఫిక్ జామ్ అయిందనే సమాచారం మేరకు ఎస్సై కొప్పుల.తిరుపతి వెంకటాపురం వెళ్లి ట్రాఫిక్ జామ్ ని క్లియర్ చేశారు. అదేవిధంగా ఇసుక క్వారీ నిర్వాహాకులు, సొసైటీ సభ్యులు లారీల కోసం పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.అదేవిధంగా మద్యం సేవించి వాహనాలు నడపరాదని, అతివేగంగా ఇసుక లారీలను నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# పెరుగుతున్న గోదావరి నది ప్రవాహం..

**లోతట్టు ప్రజలు,పశువుల కాపరులు అప్రమత్తంగా ఉండాలి.ఎస్సై కొప్పుల తిరుపతి**



**ములుగు జిల్లా క్రైమ్(వెంకటాపురం), ప్రభాతవార్త:** గోదావరి నది ప్రవాహ క్రమంగా పెరుగుతున్న నేపథ్యంలో లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా వుండాలని ఎస్సై కొప్పుల తిరుపతి ప్రకటనలో తెలిపారు. వెంకటాపురం మండల ప్రజలందరూ గతంలో జరిగిన సంఘటనలు దృష్టిలో ఉంచుకొని పశువుల కాపరులు పశువులను గోదావరి వైపు తీసుకొని వెళ్ళరాదని తెలియచేసారు. ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులపై, గోదావరిపై చేపల వేటకు వెళ్ళరాదని ప్రజలను అప్రమత్తం చేసారు.ముందస్తు చర్యలకు ప్రజలందరు సహకరించాలని కోరారు.

# ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణే ధ్యేయం

*చింతపల్లి,10జూలై,ప్రభాతవార్త:*



ప్రభుత్వ పాఠశాలలు,విద్యారంగ పరిరక్షణ తెలంగాణప్రాంతీయ ఉపాధ్యాయ సంఘం ధ్యేయమని సోనగంటి వేణుగోపాల్ తెలిపారు. గురువారం ఆయన ఆధ్వర్యంలో చింతపల్లి మండలంలోని పలు పాఠశాలల్లో తపస్ సభ్యత్వ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీర్ఘకాలంగా ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై తపస్ రాజీలేని పోరాటాలు చేస్తుందన్నారు.ఉపాధ్యాయుల సమస్యలపై అవగాహన ఉన్నఏకైక సంఘం అని తెలిపారు.ప్రభుత్వ అడ్డగోలు నిర్ణయాలతో ప్రభుత్వ విద్యారంగం సంక్షోభంలో పడిందని, చైతన్యం కలిగిన ఉపాధ్యాయులుగా ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.పలు పాఠశాలలో తపస్ కార్యకర్తల సభ్యత్వ నమోదుకు అపూర్వ స్పందన లభించిందని అన్నారు.పిఆర్టియు మాజీ అధ్యక్షుడు గోలి సుధీర్,జగ్‌రామ్ సభ్యత్వం తీసుకొని తపస్‌లో చేరడం జరిగిందన్నారు.తపస్ ఉపాధ్యా యుల సమస్యల పరిష్కారంకోసం పోరాడుతూనే,చింతపల్లి మండలంలో మూసివేసిన పాఠశాలలను తెరిపించడమే ల్యోంగా,ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణే ధ్యేయంగా పని చేస్తుందని పేర్కొన్నారు.పేదలకు విద్యాబుద్ధులు నేర్పి భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తున్న ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించుకునే లక్ష్యంగా తెలంగాణ ప్రాంతీయ ఉపాధ్యాయ సంఘం పని చేయాలని కోరారు.సభ్యత్వ నమోదులో తపస్ కార్యదర్శి కిరణ్,జిల్లా నాయకులు కల్లాల సంతోష్‌రెడ్డి,నేలంటి వెంకటేశ్వర్లు, వెంకట్, భాస్కర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా శ్రీ సీతారాముల కళ్యాణం

దమ్మక్క సేవయాత్ర గిరిజన ఉత్సవాలకి వేదికగా నిలిచిన వెంకటాపురం.

జైశ్రీరామ్ నామస్మరణతో మార్మోగిన ఆలయ ప్రాంగణం.

పురవీధుల్లో జలాభిషేకంతో శోభాయా యాత్రకు భక్తులు స్వాగతం.



**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో(వెంకటాపురం) ప్రభాతవార్త,** దమ్మక్క సేవయాత్ర, గిరిజన ఉత్సవాలను పురస్కరించుకుని భద్రాచలం శ్రీ సీతా రామచంద్ర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో గురువారం శ్రీ సీతారాముల వారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు.వేద మంత్రోచ్చారణల మధ్య, వేద పండితుల పర్యవేక్షణలో అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగిన ఈ కళ్యాణం భక్తులను తన్మయత్వానికి గురిచేసింది.గురువారం ఉదయం జరిగిన కళ్యాణ క్రతువు సమయంలో జై శ్రీరామ్, "జై జై శ్రీరామ్" అనే నినాదాలతో ఆలయ ప్రాంగణం మారు మోగింది. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బుధవారం సాయంత్రం గిరిజన సాంప్రదాయాలతో, కొమ్ము నృత్యాలు,రేల డాన్సుల మధ్య స్వామివారి రథయాత్ర ఘనంగా నిర్వహించబడింది.పుర వీధుల్లోని శోభాయాత్రకు భక్తులు జలాభిషేకంతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమ ఏర్పాట్లను భద్రాచలం దేవస్థానం బుధవారం నుంచే వేగంగా చేపట్టింది.కళ్యాణం రోజున కళ్యాణ మండపాన్ని అందంగా అలంకరించి, అన్ని అనుబంధ కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,వెంకటాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం కార్యనిర్వహణ అధికారి సత్యనారాయణ, జూనియర్ అసిస్టెంట్ అజయ్, ప్రధాన అర్చకులు నల్లంధిగల్ ఆనందాచార్యులు, మంచిరాజు సత్యనారాయణ పాల్గొన్నారు. భద్రాచలం దేవస్థానం తరఫున సూపరింటెండెంట్ కే. శ్రీనివాసరావు, అసిస్టెంట్లు ఏ. శ్రీనివాస్ రెడ్డి, ఆర్. శ్రీకాంత్, ఉప ప్రధాన అర్చకులు ఏ. రామాను జాచార్యులు, కే. విష్ణువర్ధనాచార్యులు, వేద పండితులు ఎం. రవికుమార్ శర్మ, ఎస్. వెంకటాచార్యులు, ఎస్. గోపాలా చార్యులు, రథసిబ్బంది, వంట స్వాములతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక లారీలు ట్రాఫిక్ కి ఇబ్బంది కలిగిస్తే కఠిన చర్యలు..

ఏటూరునాగారం ఎస్పీ శివమ్ ఉపాధ్యాయ....

రాంగ్ పార్కింగ్ చేసిన 30 ఇసుక లారీలకు పెనాల్టీ విధించిన పేరూరు పోలీసులు....



**ప్రభాత వార్త వాజేడు** ఇసుక లారీలు రాంగ్ పార్కింగ్ చేసి ట్రాఫిక్ ఇబ్బంది కలిగిస్తే కఠిన చర్యలు ఉంటాయని ఎటు నాగారం ఏఎస్పి శివం ఉపాధ్యాయ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సరైన ప్రదేశంలో పార్కింగ్ చేసుకోవాలని ఇసుకరాకు వెళ్లే దారుల్లో ట్రాఫిక్ నిబంధన పాటించకుండా ఇష్టానుసారంగా పార్కింగ్ చేసే లారీలపై సరే అది తీసుకుంటా మని ఆయన తెలిపారు ఇసుక క్వారీ నిర్వహించే ధర్మారం, టేకులగూడెం యజమానులు తప్పనిసరిగా పార్కింగ్ స్థలం ఏర్పాటు చేసుకోవాలని హెచ్చరించడం జరిగింది అలాగే 163జాతీయ రహదారి పైన వాహనాలు నిలుప రాదు డ్రైవర్లు మద్యం సేవించి వాహనాలు నడుపరాదని అతి వేగం తో వాహనాలు నడుపరాదు ఏ ఎస్పీ సూచించారు.గురువారం ఏటూరునాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ సూచనల మేరకు ధర్మారం ఇసుక క్వారీకి లోడింగ్ కోసం వచ్చే లారీల వలన పార్కింగ్ స్థలం కానటువంటి రోడ్లపైన లారీల డ్రైవర్లు ఇష్టం వచ్చినట్లు పార్కింగ్ చేయడం వలన ధర్మారం నుండి చెరుకూరు గ్రామాల మధ్యలో ట్రాఫిక్ జామ్ అయ్యి పేరూరు, అయ్యవారిపేట, ధర్మారం, చెరుకూరు గ్రామ ప్రజల యొక్క ప్రయాణం కి ఆటంకం కలుగడం వలన పేరూరు ఎస్ ఐ జి. కృష్ణ ప్రసాద్ తన సిబ్బంది తో 11నుండి 1 గంటల వరకు ట్రాఫిక్ క్లియర్ చేసి రాంగ్ పార్కింగ్ లో నిలిపినటువంటి 30లారీలకు ఫైన్ విధించారు.

## వైభవంగా గురుపౌర్ణమి వేడుకలు

ప్రత్యేక పూజలు చేసిన ఏఎస్పీ శివం ఉపాధ్యాయ దంపతులు



**ఏటూరునాగారం: ప్రభాతవార్త** మండల కేంద్రంలోని శ్రీ షిర్డిసాయిబాబా ఆలయంలో గురు పౌర్ణమి వేడుకలు గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాయినాధుడు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చాడు .గురువారం ఆలయంలో ఉదయం సాయిబాబా, శివ,దత్తాత్రేయుడు, వినాయకుడి విగ్రమాలకు పాలాభిషేకం, పంచామృత అభిషేకాలను అర్చకులు యల్లాప్రగడ భానుప్రకాష్‌శర్మ నిర్వహించారు. ఈసందర్భంగా స్థానిక ఏఎస్పీ శివం ఉపాధ్యాయ దంపతులు సాయినాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఏఎస్పీ ప్రారంభించి భక్తులకు అన్నప్రసాదాన్ని అందజేశారు. ఆలయానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి ప్రత్యేక పూజలు చేసి కొబ్బరి కాయలను కొట్టి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. సాయంత్రం నిర్వహించిన కార్యక్రమంలో బాబా పల్లకిని పురవీధుల గుండా ఊరేగించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎక్సైస్ రాజ్‌కుమార్, ఆలయ కమిటీ చైర్మన్ పెండ్యాల ప్రభాకర్, బచ్చు సతీష్ కుమార్, గంజి రమేష్ ,జగదీష్, వేణు మాధవ్ , సాయి సేవకులు, తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా ఓటర్ల జాబితా

భద్రాచలం ఆర్డీవో దామోదర్ రెడ్డి..



**ప్రభాత వార్త వాజేడు** పారదర్శకంగా ఓటర్ల జాబితా తయారు చేయాలని భద్రాచలం ఆర్డీవో దామోదర్ రెడ్డి అన్నారు. గురువారం వాజేడు, వెంకటా పురం మండలాల బూత్ లెవెల్ అధికారుల శిక్షణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఎన్నికల ఓటర్ల జాబితాను రూపొందించడంలో బూత్ లెవెల్ అధికారులది కీలక పాత్ర అని సమర్థవంతంగా బాధ్యతను నిర్వర్తించాలని ఆయన సూచించారు. సెన్సిటివ్ ఇంటెన్సివ్ రివిజన్ లో భాగంగా ఎన్నికలకు ముందే అన్ని రకాల ఓటర్ల సవరణ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వాజేడు తహశీల్దార్ శ్రీనివాస్,వెంకటాపురం తహశీల్దార్, గిర్దావర్ కుమారస్వామి బూతు లెవల్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు

## పెరుగుతున్న గోదావరి..

పేరూరు వద్ద 14 మీటర్లకు చేరుకున్న నీటిమట్టం...



**ప్రభాత వార్త వాజేడు** ఎగువ ప్రాంతాలైన మహారాష్ట్ర, చత్తీస్ ఘడ్ రాష్ట్ర ల్లో కురిసిన వర్షాల కారణంగా ములుగు జిల్లా వాజేడు మండలంలో గోదావరి ఉధృతంగా పెరుగుతుంది. గోదావరిలోకి అత్యధికంగా చేరడంతో గోదావరికి జలకళవచ్చింది. ములుగు జిల్లా వాజేడు మండల పరిధిలోని పేరూరు గ్రామంలో గోదావరి క్రమేపి పెరుగుతూ సాయంత్రం సమయానికి 14 మీటర్లకు చేరుకుంది.మరింతగా పెరిగే అవకాశం ఉందని సిడబ్ల్యుసి అధికారులు తెలిపారు. దీంతో పూసూరు బ్రిడ్జి వద్ద గోదావరి ఉధృతంగా ప్రవహిస్తోంది. వాగులు, వంకలు నిండుగా వరద నీటితో ప్రవహిస్తున్నాయి. ఇప్పటికే జిల్లా మత్స్యశాఖ వారు కూడా గోదావరిలోకి చేపల వేటకు వెళ్లొద్దని హెచ్చరిక జారీ చేశారు. గోదావరి ఉధృతి మరింతగా పెరిగే అవకాశం ఉంది. మత్స్యకారులు ఎవరు గోదావరిలోకి వెళ్ళొద్దని హెచ్చరించారు. గోదావరి లోతట్టు ప్రాంతంలో ఉన్నటువంటి ప్రజలు ఎప్పటి కప్పుడు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు కోరుతున్నారు. అదేవిధంగా గోదావరి లోతట్టు ప్రాంతాలను ఎంపీడీవో శ్రీకాంత్ పరిశీలించారు.

# ఏటూరునాగారం వార్త

## సోషియాలజీ లో డాక్టరేట్ పొందిన రజిత

గవర్నర్ చేతుల మీదుగా పట్టా అందుకున్న రజిత




**ప్రభాతవార్త, వెంకటాపూర్ (రామప్ప):** మండలంలోని పాపయ్యపల్లి గ్రామంలో మిషన్ కాకతీయ మరియు రూరల్ డెవలప్మెంట్ లో సోషలాజికల్ స్టడీ ఇన్ వరంగల్ డిస్టిక్ ఆఫ్ తెలంగాణ స్టేట్ అనే అంశంపై పి హెచ్ డి పూర్తి చేసి రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా బానోత్ రజిత డాక్టరేట్ పట్టా అందుకున్నారు. మండలంలోని పాపయ్యపల్లి గ్రామానికి చెందిన భానోత్ రజిత కాకతీయ యూనివర్సిటీలో మిషన్ కాకతీయ మరియు రూరల్ డెవలప్మెంట్ లో సోషలాజికల్ స్టడీ ఇన్ వరంగల్ స్టడీ ఆఫ్ తెలంగాణ అనే అంశంపై పి హెచ్ డి పూర్తిచేసి డాక్టరేట్ పొందారు. అంతేకాకుండా గతంలో పలు జాతీయ మరియు అంతర్జాతీయ సెమినార్లతో పాటు ఆర్టికల్స్ రాసి పలువురితో ప్రశంసలు పొందారు. సోషలాజి కల్ స్టడీ. పి హెచ్ డి పూర్తి చేసిన రజిత సోమవారం రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా డాక్టరేట్ పట్టా అందుకొని ములుగు జిల్లా ప్రజల ప్రశంసలు పొందారు. నిరుపేద కుటుంబానికి చెందిన రజితకు డాక్టరేట్ రావడంతో గ్రామస్తులు వారి కుటుంబ సభ్యులు అభినందనలు తెలిపారు.




## గురువులను సన్మానించడం శిష్యులకు గొప్ప వరం

గోవిందరావుపేట ప్రభాతవార్త.



మండలంలో గురువారం నాడు గురు పౌర్ణమి వేడుకలు ఆయా గ్రామాలలోనీ దేవాలయాలలో, పాఠశాలలలో గురువులను సన్మానించి పూజించడం జరిగింది. గోవిందరావుపేట మండలంలోని ఫ్రూట్ ఫారం గ్రామంలోని చల్వాయి గ్రామం మాజీ సర్పంచ్ దేవుడు సమ్మయ్య గురు పౌర్ణమి సందర్భంగ సన్మానించడం జరిగింది. హిందూ పండుగ గురువులు రాష్ట్రవ్యాప్తంగా నలుమూలల నుండి విచ్చేసి గురువుని సన్మానించడం జరిగింది. బహుజన పూజల శివశక్తుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఐన ఈసం సమ్మయ్య ని గురువారం నాడు పలు రాష్ట్రాల గ్రామాల నుండి శివసత్తులు వచ్చి గురువు సమ్మయ్యని సన్మానించి ఆశీర్వాదాలు తీసుకోవడం జరిగింది. అనంతరం గురువు సమ్మయ్య మాట్లాడుతూ, మహాభారతంలోని రచయిత వేద వ్యాసుని జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం నాడు పెద్ద ఎత్తున రాష్ట్రమే కాకుండా వివిధ రాష్ట్రాల నుండి కూడా శిష్యులు విచ్చేసి గురువులను సత్కరించి పూలమాలలతో సన్మానించడం ఎంతో ఆనందంగా ఉందని గురువు లేనిదే విద్య లేదని విద్య ఉంటేనే నాగరికత పెరుగుతుందని గురువుల వల్ల శిష్యులు ఎంతోమంది ఎన్నో రంగాల్లో స్థిరపడి ఉన్నారని అలాంటి కారణమైన గురువులను పూజించడం,సత్కరించడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు.గురువు ఎప్పుడూ శిష్యుడు అని నేర్చుకోవాల్సిన రోజు నాడు శిష్యుడే అవుతాడు అని అన్నారు. గురువు దగ్గరకు వచ్చిన శిష్యులను అందరిని ఆశీర్వదించినారు.ఈ కార్యక్రమంలో శిష్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

# మెగా ఆయిల్‌ఫామ్ ప్లాంటేషన్‌ను ప్రారంభించిన కలెక్టర్

- రైతులు ముందుకు రావాలి
- భారీ రాయితీతో డ్రిప్ పరికరాలు అందచేత
- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

తెలంగాణ ప్రభుత్వం ఆయిల్ ఫామ్ సాగు విస్తరణ పైన దృష్టి సారించి దేశంలోనే మన రాష్ట్రం మొదటి స్థానం లో ఉండేలా రైతులను ప్రోత్సహిస్తుందని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా తెలిపారు. ఆయిల్‌పామ్ మెగా ప్లాంటేషన్‌లో భాగంగా గురువారం లింగాలఘనపూర్ మండలం నెల్లుట్ల గ్రామ రైతు చిట్ల జ్ఞానేందర్‌రెడ్డికి చెందిన 12.5ఎకరాలలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా చేతులమీదుగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్ జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశానికే సరిపడా పామ్ ఆయిల్ ఉత్పత్తి చేసే సామర్థం రైతులకు ఉందని గమనించి ఉద్యానశాఖ ద్వారా మొక్కలతో పాటు పంట సాగుకు అవసర అయ్యే డ్రిప్ ఇరిగేషన్ సిస్టంని రాయితీ పైన ప్రభుత్వం



అందిస్తుందన్నారు. మార్కెట్‌లో డిమాండ్ ఉన్న పంటల వైపు రైతులను మళ్లించేందుకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తూ ఇందుకోసం అవసరమైన పెట్టుబడి సాయాన్ని రైతులకు అందజేస్తోందన్నారు. మొక్కల అందజేత నుంచి ఎరువులు, డ్రిప్పు పరికరాలు, అంతర పంటల సాగు తదితర వాటికి ప్రభుత్వం ప్రోత్సహకాలు ఇస్తోందని, ఎస్సీ, ఎస్టీ రైతులకు వందశాతం, బీసీ రైతులకు 90శాతం, ఇతర వర్గాల రైతులకు 80శాతం చొప్పున రాయితీ సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. తక్కువ మంది కూలీల వినియోగం, తక్కువ నీటి వాడకంతో వేసే ఆయిల్‌పామ్ పంట వల్ల ఎక్కువ రాబడి పొందవచ్చు అన్నారు. ఈ సంవత్సరం 3500ఎకరాల లక్ష్యంగా ఇప్పటివరకు 783ఎకరాలకు మంజూరు ఇచ్చి మొక్కలను అందచేస్తున్నామ న్నారు. ఆయిల్‌ఫామ్ పంట విక్రయించడానికి రైతులు ఇబ్బంది పడకుండా జనగాం జిల్లాల్లో నియోజకవర్గానికి ఒకటి చొప్పున జిల్లాకి 3కలెక్షన్ సెంటర్లు మంజూరు చేశామన్నారు. 40ఎకరాలలో ఆయిల్ పామ్ మొక్కలకు నర్సరీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. అలాగే నూతన ఆయిల్‌ఫెడ్ భవనంకి స్థలం కేటాయించడం జరిగిందన్నారు. అదేవిధంగా జనగామ జిల్లావ్యాప్తంగా 18పోట్ల వంద ఎకరాలలో మెగా ఆయిల్‌ఫామ్‌ప్లాంటేషన్‌లు ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి శ్రీధర్ రావు, జిల్లా వ్యవసాయ అధికారి రామారావు నాయక్, జిల్లా ఆయిల్ ఫెడ్ మేనేజర్ శంకర్, ఆయిల్ ఫెడ్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# ఇంటిగ్రేటెడ్ పాఠశాలను అడ్డుకోవాలని చూస్తే ఊరుకోం

- కేయూ విద్యా సంఘాల ఐక్యకాచరణ కమిటీ

ఎడ్యుకేషన్ కేయూ, జూలై 10 ప్రభాతవార్త :

కాకతీయ యూనివర్సిటీలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాలను స్వాగతిస్తున్నామని కాకతీయ యూనివర్సిటీ వీ.సి వైస్ చాన్సలర్‌కు గురువారం వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ పేద విద్యార్థుల భవిష్యత్తు కోసం అంతర్జాతీయ ప్రమాణాలతో తీసుకొస్తున్న ఇంటిగ్రేటెడ్ పాఠశాలను అడ్డుకుంటే ఊరుకునేది లేదన్నారు. బీఆర్‌ఎస్‌వీ విద్యార్థి సంఘం పేద విద్యార్థుల భవిష్యత్తును పక్కనపెట్టి ఇంటిగ్రేటెడ్ స్కూల్‌పై రాజకీయం చేసి అడ్డుకోవాలని చూస్తే ఊరుకునేది లేదన్నారు. యూనివర్సిటీలను నిర్వీర్యంచేసి యూనివర్సిటీ భూములు కబ్జాలు జరిగాయని, బిఆర్ఎస్ ప్రభుత్వం సమయంలోనే



జరిగిందన్నారు. ప్రైవేట్ యూనివర్సిటీలు తీసుకొచ్చి ప్రభుత్వం యూనివర్సిటీలను నిర్వీర్యం చేసిన ఘనత బీఆర్ఎస్ పార్టీది అన్నారు. ఇన్ని ఘనకార్యాలు చేసిన బీఆర్ఎస్‌పార్టీ అనుబంధ విద్యార్థి సంఘానికి యూనివర్సిటీల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. ఇప్పటికైనా వారి పద్ధతిని మార్చుకొని పేద విద్యార్థుల భవిష్యత్ కోసం అంతర్జాతీయ ప్రమాణాలతో తీసుకొస్తున్న ఇంటిగ్రేటెడ్ స్కూలు స్వాగతించాల్సిందిగా వారు కోరారు. తక్షణమే ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు యూనివర్సిటీ అధికారులు స్థలం కేటాయించి పనులు ప్రారంభించాలని విద్యార్థి సంఘాల ఐక్యకారి చరణ కమిటీ తరపున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు పీడీఎస్‌యు డి.సారయ్య, వంశీ కృష్ణ, టీజీవీపీ మేడ రంజిత్ కుమార్, టిటిఎస్ఎఫ్ డా.రాజునాయక్, టీఎస్ఎఫ్ కన్నం సునీల్, బీఎస్ఎఫ్ బొట్ల మనోహర్, కడపాక రాజేందర్, ఎఐఎస్ఎఫ్ సాయికృష్ణ, బీసీ సంఘం సిహెచ్.సుమన్ ఎంవీవీ కేతపాక ప్రసాద్, కాకతీయ యూనివర్సిటీ పరిశోధక విద్యార్థులు, పీజీ విద్యార్థులు పాల్గొన్నారు.

# యూనివర్శిటీ భూములను కాపాడాలని సంతకాల సేకరణ

ఎడ్యుకేషన్ కేయూ, జూలై 10 ప్రభాతవార్త :

అన్యాక్రాంతమవుతున్న కాకతీయ యూనివర్సిటీ భూములను కాపాడాలని, యూనివర్సిటీ భూములకు హద్దులు నిర్మించి ప్రహరి గోడ నిర్మించాలని, గత నెల 17వ తారీఖున యూనివర్సిటీ పాలకమండలి యూనివర్సిటీ భూములలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాలకమండలి ఆమోదం తెలిపిన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని గురువారం కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో సంతకాల సేకరణ చేపట్టారు. ఒక కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన భారత్ బచావో రాష్ట్ర నాయకులు విశ్రాంత అధ్యాపకులు వెంగల్ రెడ్డి, ఓం బ్రహ్మాలు మాట్లాడుతూ ఇప్పటికే ప్రభుత్వం వివిధ అవసరాల దృశ్య కొంత భూమిని తీసుకున్నదని, కబ్జా కోరలు కొంత భూమిని ఆక్రమించారని, ఇప్పుడు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం కోసం 20నుండి 30ఎకరాల వరకు భూములు తీసుకోవడం వలన యూనివర్సిటీ భవిష్యత్తు అవసరాలకు భూముల




కొరత ఏర్పడుతుంది కావున యూనివర్సిటీ భూములను ఇతరత్రా అవసరాలకు వినియోగించకుండా భవిష్యత్తు యూనివర్సిటీ అవసరాల కోసం కాపాడుకోవాల్సిన బాధ్యత అందరి పైన ఉంది కావున యూనివర్సిటీ అధికారులు ఈ విషయమై దృష్టి సారించి అన్యాక్రాంతమవుతున్న భూముల చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలని వారన్నారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల బాధ్యులు పిడిఎస్యు ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి మర్రి మహేష్, ఏఐఎస్ఐఎస్ రాష్ట్ర కార్యదర్శి గడ్డం నాగార్జున, డిఎస్ఏ రాష్ట్ర కన్వీనర్ కామగోని శ్రావణ్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్, స్వేరో స్టూడెంట్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎల్మూరి సాయికుమార్, బిఎస్ఎఫ్ యూనివర్సిటీ అధ్యక్షులు శివకుమార్, బిఆర్ఎస్వి యూనివర్సిటీ నాయకులు పస్తం అనిల్ కుమార్ తదితరులు మాట్లాడారు. అలాగే ఈ కార్యక్రమంలో డిఎస్ఏ జిల్లా కన్వీనర్ ఉప్పుల శివ, ఎస్ఎఫ్ఐ యూనివర్సిటీ అధ్యక్ష కార్యదర్శులు సాయి, జశ్వంత్ లతో పాటు శేఖర్, సురేష్, నరేష్‌లతో పాటు యూనివర్సిటీ ఉద్యోగులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పెండింగ్ కేసుల పరిష్కారానికై సహకరించాలి

-జిల్లా ప్రధాన న్యాయమూర్తి అబ్దుల్ రఫీ

మహబూబాబాద్ బ్యూరో,జూలై10,ప్రభాతవార్త:



మహబూబాబాద్ జిల్లాలో పెండింగ్ కేసుల పరిష్కారానికై సహకరించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహ్మద్ అబ్దుల్ రఫీ అన్నారు. గురువారం జిల్లా కోర్టు ఆవరణలో రెవెన్యూ, పోలీస్ అధికారులతో ఏర్పాటు చేసిన సమన్వయ సమావేశంలో వారు మాట్లాడుతూ క్రిమినల్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలంటే జైల్లో ఉన్న ఖైదీలను కోర్టులో సకాలంలో హాజరుపరుచాలని, పెండింగ్ వారెంట్లను త్వరగా క్లియర్ చేయాలన్నారు. సాక్షులను సరైన సమయంలో హాజరుపరుచాలని, విచారణ అధికారులు తమతమ విచారణలను త్వరగా ముగించి కోర్టుకు సహకరించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్‌వత్సల్‌టొప్పో, సీనియర్ సివిల్ జడ్జి శాలిని, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి స్వాతిమురారి, అదనపు జూనియర్ సివిల్ జడ్జి అరవపల్లి కృష్ణతేజ్, తొర్రూరు జూనియర్ సివిల్ జడ్జి దీరజ్‌కుమార్, డిఎస్పిలు తిరుపతిరావు, కృష్ణకిషోర్, జిల్లా కోర్టు పరిపాలన అధికారి క్రాంతికుమార్, సిఐలు, ఎస్సైలు, ఎక్సైజ్‌శాఖ అధికారులు పాల్గొన్నారు.

# మెలకువలు పాటిస్తే పత్తి సాగులో అధిక దిగుబడులు

చెన్నారావుపేట, జూలై 10, ప్రభాతవార్త




రైతులు మొదటి నుండే మెలకువలు పాటిస్తే పత్తి సాగులో తగిన లాభాలు వస్తాయని వ్యవసాయ శాస్త్రవేత్తలు డా.సౌమ్య, డా.రాజులు అన్నారు. పీవీ నర్సింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయం పరిధిలోని మామునూరు కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో సేంద్రీయ పత్తి పరిశోధన సంస్థ సహాయంతో మండలంలోని లింగగిరి గ్రామంలో పత్తి పంట సాగు, దిగుబడులపై గురువారం శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఇందులో ముఖ్య అతిథిగా పాల్గొన్న శాస్త్రవేత్తలు రైతులకు సలహాలు, సూచనలు అందించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ రైతులు అధిక సాంద్రత పద్దతిలో పత్తి పంట సాగు చేయాలన్నారు. తద్వారా కూలీల ఖర్చు తగ్గి దిగుబడులు వస్తాయన్నారు. అలాగే లింగాకర్షక బుట్టలు అమర్చడం వలన గులాబి పురుగుల వృద్ధిని తగ్గించవచ్చన్నారు. రసాయనిక ఎరువులకు బదులు సేంద్రీయ ఎరువుల వాడకం ఎంతో మంచిదన్నారు. రైతులు సస్యరక్షణ చర్యలు పాటిస్తూ సలహాలు సూచనలు పాటించడం ఎంతో మంచిదన్నారు. రైతులకు ఎలాంటి సందేహాలు ఉన్నా వ్యవసాయ అధికారులను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో యంగ్ ప్రొఫెషనల్స్ హర్షరెడ్డి, సాయిచంద్, రైతులు పాల్గొన్నారు.

# పేదవాడి సొంతింటి కలను సాకారం చేసిన ప్రభుత్వం

జనగామ రూరల్, జూలై 10 ప్రభాతవార్త :

జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నియోజకవర్గ ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి సూచన మేరకు జనగామ మండలం గానుగుపహాడ్ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు వచ్చిన లబ్ధిదారులు వంగ పద్మ-ఉప్పలయ్య, నమిలే విష్ణులకు సంబంధించిన ఇల్లులు ముగ్గులు పోసుకున్న సందర్భంగా జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లింగాలనర్సి రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మెరుగు బాలరాజు హాజరై ప్రారంభించారు. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుడు నమిలే విష్ణు గౌడ్ బిఆర్ఎస్ ప్రభుత్వంలో 10సంవత్సరాలు పార్టీ కోసంఎంతో కష్టపడ్డ అతనికి కనీసం డబుల్ బెడ్ రూమ్ ఇల్లురాక అద్దెకు ఉన్నానంటూ, తన కల ఈరోజు నెరవేరిందని సంతోషంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని వారు తెలిపారు. జిల్లా కాంగ్రెస్ నాయకులు కరుణాకర్ రెడ్డి, కిష్ట స్వామి, దుర్గేష్, జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు బడికే ఇందిరా, మార్కెట్ డైరెక్టర్ నామాల శ్రీనివాస్, బన్సీ నాయక్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రకాష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ భద్రకాళి శాకాంబరీ ఉత్సవాలు పూర్తి

### హాజరైన రాష్ట్ర దేవాదాయ అటవీ శాఖ మంత్రి కొండ సురేఖ

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

శ్రీ భద్రకాళి దేవస్థానంలో గత పదిహేను రోజులుగా జరుగుతున్న రాకాంత దీక్ష పూర్వక శాకంభరీ నవరాత్రులు నేటితో ముగిశాయి. గురువారం పదిహేనవ రోజు ఆషాడ శు+ పౌర్ణమి రోజున అమ్మవారిని శాకంభరిగా అలంకరించి పూజారాధనలు జరిపారు. ఉదయం గరౌ 1000లకు దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు శ్రీమతి కొండ సురేఖ ఆలయానికి విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం అమ్మవారి దర్శనానికి దేవస్థానం వారు అనుమతించగానే కట్టలు తెంచుకున్న ఆనందంతో గుడిలోపలికి వచ్చి శాకంభరీ అలంకారములో ఉన్న అమ్మవారిని దర్శించుకొని పులకించిపోయారు. ఆలయానికి విచ్చేసిన మంత్రికి ఆలయ చైర్మన్ డాౌ బి. శివసుబ్రహ్మణ్యమ్, ధర్మకర్తలు శ్రీయుతులు తొనుపునూరి వీరన్న గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, ఒరుగంటి పూర్ణచందర్, తొగరు బ్రాంతి, బింగి సతీష్, మోతుకూరి మయూరిరామేశ్వర్రావు, గాండ్ల స్రవంతి, నార్ల సుగుణ. వెలదుగు అంజనేయులు, జారతి వెంకటేశ్వర్లు, అనంతుల శ్రీనివాస్ రావు, ఈవో శ్రీమతి శేషు భారతి ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి శేషు లు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. దేవస్థానం ప్రాంగణం అంతా భద్రకాళి శరణం



మమ, శాకంభరీ శరణం మమ అనే నామ స్మరణతో మారుమ్రోగింది. ఆలయ ఈఓ శ్రీమతి శేషుభారతి పోలీ మరియు ప్రభుత్వ శాఖల సమన్వయంతో జరిపిన ఏర్పాట్లు భక్తుల ప్రశంసలకు పాత్రమయ్యాయి. వేలాదిమంది భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. సుమారు 10000 కిలోల కూరగాయలు, పండ్లు సేకరించి దండలుగా చేసి అమ్మవారిని సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఉదయం గం++ 0300లకు ప్రారంభమైన అమ్మవారి శాకంభరీ అలంకరణ గరౌ 930వరకు సాగింది. గరౌ 10 00లకు పూజానంతరం భక్తులను దర్శనానికి అనుమతించారు అమ్మవారి అలంకరణకు కావలసిన కూరగాయలు, పండ్లు నిన్న సాయంకాలం గం++ 0600ల నుండి భక్తులు సుచిగా గుడికి చేరుకొని అర్ధకుల సూచనల స్వీకరిస్తూ దండలుగా చేసి ఇచ్చారు. మూర్తి రహస్యంలో 12వ శ్లోకం నుండి 17వ శ్లోకం వరకు ఈ శాకంభరీ ఆరాధనా విశేషం వివరించబడింది. ఈ శాకంభరీ దేవి నీల వర్ణం కలిగి కమలాసనముపై సుందరముగా నుండి తన చేతులయందు వరిమొలకలు, పుష్పములు, ఫలములు, చిగురుటాకులు, దుంపగడ్డలు మొదలగు కూరగాయల సముదాయమును ధరించి ఉండును. ఈ శాక సముదాయములు అంతులేని కోరికలను తీర్చు రసములు గలపై జీవులకు కలుగు అలక దప్పి మృత్యువు, ముసలితనము మరియు శ్వరము మొదలగు వానిని పోగొట్టును. ఉమా, గౌరీ, సతీ, చండీ, కాళికా, పార్వతీ అనే పేర్లతో కూడా ఈ దేవి ప్రసిద్ధి పొందినది. ఈ శాకంభరీ దేవిని భక్తితో ధ్యానం చేయువారు, నమస్కరించువారు, జపించువారు, పూజించువారు తరిగిపోని అన్న, పానామృత ఫలములను అతి శీఘ్రముగా పొందుతారని ఈ మూర్తి రహస్యంలో తెలుపబడింది. శాస్త్రాలలో ఈ శాకంభరీ: మహాత్యం వివరింపబడి ఉండటం వలన ఈ శాకంభరీ ఆరాధన బహుళ జనాదరణ పొందినది. శాకంభరీ అంకరణ హన్మకొండ టీచర కాలనీ వాసి ప్రముఖ పవర్ ఇన్స్టాలేషన్స్ కాంట్రాక్టరు డా. మండువ శేషగిరిరావురేణుక దంపతులు మరియు హైదరాబాదు వాస్తవ్యులు శ్రీ ఈమని హరికృష్ణ స్మిత దంపతులు సౌజన్యంతో జరిగింది. పోలీసు శాఖవారు. ఎన్ సి సి వాలంటర్లు మరియు శ్రీ లక్ష్మీ మ్రవెంకటేశ్వర మరియు వెంకటేశ్వర సేవా సమితి సభ్యులు భక్తులుకు క్యూలైన్లలో సేవలందించారు. భద్రకాళి సేవాసమితి కన్వీనర్ శ్రీ అయితాః గోపీనాథ్ ఆధ్వర్యంలో వేలాది మంది భక్తులకు ప్రసాద వితరణ జరిపారు. అనంతరం శాకంభరీ నవరాత్రుల పూర్ణాహుతి కార్యక్రమం జరిగింది.

# డ్రైన్‌ల నిర్మాణం తరువాతే రోడ్లు వేయాలి

### బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్

### 53 వ డివిజన్ లో క్షేత్ర స్థాయి లోచేపట్టనున్న అభివృద్ధి పనుల పరిశీలన

### భవన నిర్మాణ అనుమతుల జారీ కోసం పరిశీలన

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

డ్రైన్ ల నిర్మాణం తరువాత రోడ్లు వేయాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. గురువారం నగర పరిధి లోని 53 వ డివిజన్ సరస్వతి నగర్ సమ్మయ్య నగర్ ప్రాంతాల్లో కమిషనర్ సైట్ ఇన్స్పెక్షన్ చేసి ఈ ప్రాంతం లో చేపట్టనున్న అభివృద్ధి పనుల వివరాలను ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకొని



సమర్ధవంతం చేపట్టుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ వివిధ పనులు చేపట్టుకు ప్రపోజల్స్ వచ్చినపుడు గూగుల్ మ్యాప్ ద్వారా ముందస్తుగా ఒక స్పష్టత ఏర్పరచుకోవాలని డ్రైన్ లు నీటి సరఫరా సంబంధిత పనులు పూర్తి చేసిన తర్వాతే సి సి రోడ్లు నిర్మించాలని అన్నారు. భవన నిర్మాణ అనుమతుల జారీ కోసం పరిశీలన... శంభుని పేట రెడ్డి పురం విద్యుత్ నగర్ గోపాల్ పూర్ చింతగట్టు బ్రిడ్జి ప్రాంతం లో భవన నిర్మాణ అనుమతుల కోసం ప్రజలు దరఖాస్తు చేసుకున్న నేపధ్యం లో వాస్తవ పరిస్థితులను తెలుసుకోవడానికి కమిషనర్ క్షేత్ర స్థాయిలో పర్యటించి నమోదు చేసిన కొలతలను పరిశీలించి కొలిచి అధికారులను వివరాలు అడిగి తెలుసుకొని నిర్ధారణ జరిపి నమోదు చేసిన కొలతలు వాస్తవం గా ఉన్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ ఏసిపి రజిత ఏర్షాద్ ఈ ఈ రవికుమార్ డి ఈ రాజ్ కుమార్ ఏఈ హరికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బీవీపీ కార్యక్రమాలు స్ఫూర్తిదాయకం

### ఘనంగా భారత్ వికాస్ పరిషత్ ఫౌండేషన్ డే వేడుకలు

### ఓరుగల్లు శాఖ అధ్యక్షుడు డాక్టర్ సుధీర్ కుమార్

*వరంగల్ బ్యూరో, జూన్ 10 ప్రభాతవార్త*

భారత్ వికాస్ పరిషత్ నిర్వహిస్తున్న పలు సేవా కార్యక్రమాలు ఎంతో స్ఫూర్తిదాయకమని బివిపి ఓరుగల్లు శాఖ అధ్యక్షుడు డాక్టర్ సుధీర్ కుమార్ అన్నారు. గురువారం హంటర్ రోడ్డు నంది హిల్స్లోని భారత్ వికాస్ పరిషత్ జిల్లా కార్యాలయంలో బీవీపీ స్థాపన దివస్ బివిపి



ఫౌండేషన్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సుధీర్ కుమార్ మాట్లాడుతూ 1963 జులై 10న డాక్టర్ సూరజ్ ప్రకాష్ తొలిసారిగా ఢిల్లీలోని భారత్ వికాస్ పరిషత్ అనబడే సేవా సంస్థను స్థాపించినట్లు తెలిపారు. భావసారుభ్యత కలిగిన పలువురు పెద్దలు సమాజసేవ చేయటం అనే భావనను ముందుంచిన వ్యక్తి డాక్టర్ సూరజ్ ప్రకాష్ అని కార్యదర్శి కే సత్యనారాయణ అన్నారు. డాక్టర్ సూరజ్ ప్రకాష్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. గురువారం గురు పౌర్ణమి పునస్కరించుకొని గురువులను, తల్లిదండ్రులను పూజించు కోవాలని ఆయన అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో భారత్ వికాస్ పరిషత్ బాధ్యులు బి.ఎన్.రెడ్డి, జైపాల్ రెడ్డి, కమలామనోహర్, చంచలగర్వాల్, వివేకానంద ప్రసాద్, దామోదర్, రామానుజన్, కేశవరెడ్డి, మాధురి తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ వార్త

# పారిశుద్ధ్య సిబ్బంది పనితీరు పర్యవేక్షణ బాధ్యత జవాన్లదే

### బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్

### 4,5,6 డివిజన్ లలో క్షేత్ర స్థాయి శానిటేషన్ తనిఖీలు

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*



క్షేత్ర స్థాయి లో పారిశుద్ధ్య సిబ్బంది పనితీరు పర్యవేక్షణ బాధ్యత జవాన్ల దే అని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. నగర పరిధి లోని 4,5,6 డివిజన్ ల పరిధి లోని టైలర్ స్ట్రీట్ కుమార్ పల్లి మార్కెట్ రెడ్డిపురం పెగడపల్లి డబ్బాలు ప్రాంతాల్లో గురువారం కమిషనర్ క్షేత్రస్థాయిలో పర్యటించి సానిటేషన్ నిర్వహి తీరును అధికారులను అడిగి తెలుసుకొని సమర్థవంతం గా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు ఈ సందర్భం గా కమిషనర్ సిబ్బంది అటెండెన్స్ రిజిస్టర్ ను పరిశీలించిన కమిషనర్ హాజరు లో నమోదు చేసిన సిబ్బంది ఏరియా లో ఎక్కడ పని చేస్తున్నారో తనిఖీ చేశారు. ఏరియాలో ఎంత మంది జవాన్ లు విధులు నిర్వహిస్తున్నారు? జవాన్ లకు సిబ్బంది కి సమన్వయం ఉందా? లేదా? తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. జవాన్ లకు సిబ్బంది విధులను నిరంతరం పర్యవేక్షి ంచాలని స్వచ్ఛ ఆటో లు, ట్రాక్టర్ లు ప్రతి రోజు ఎన్ని ట్రిప్పులు వేస్తున్నారో పరిశీలించాలని ఆయా ప్రాంతాల్లో డ్రైన్ లను ఎన్ని సార్లు శుభ్రం చేస్తున్నారో అవగాహన ఉండాలని సిబ్బంది విధి నిర్వహణ విషయం లో తప్పుడు సమాచారం అందిస్తే సంబంధిత జవాన్ల ను సస్పెండ్ చేయడం జరుగుతుందని శానిటేషన్ తదుపరి ట్రేడ్ కలెక్షన్ వసూలు చేసే బాధ్యత జవాన్ల దే నని జవాన్ల కు కేటాయించిన డివిజన్ లలో 100 శాతం గృహాల నుండి చెత్త సేకరణ తడి పొడి చెత్త ను వేరు చేసి సేకరించాలని స్వచ్ఛ ఆటో లకు తడి పొడి చెత్త ను వేయడానికి వీలుగా వేరు వేరు. కంపార్ట్ మెంట్ లు ఉండాలని జవాన్ల కు కేటాయించిన ఏరియా లో ట్రేడ్ లైసెన్స్ లేకుండా దుకాణాలు నడిపితే సంబంధిత జవాన్ పెనాల్టీ చెల్లించాలని కమిషనర్ అన్నారు. సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి సానిటరీ సూపర్ వైజర్ నరేందర్ ఏ ఈ హరికుమార్ సానిటరీ ఇన్స్పెక్టర్ లు అనిల్ ప్రకాశ్ జవాన్ లు తదితరులు పాల్గొన్నారు.

# రెండవ- నాల్గవ సెమిస్టర్ ఫలితాలు విడుదల

*ఎడ్యుకేషన్ కేయూ, జూలై 10 ప్రభాతవార్త :*

ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) నర్సంపేటలో మే 2025నెలలో నిర్వహించిన బి.ఏ, బి.కామ్, బి.ఎస్.సి (లైఫ్ సైన్సెస్), బి.ఎస్.సి (ఫిజికల్ సైన్సెస్) రెండవ, నాల్గవ సెమిస్టర్ పరీక్షలఫలితాలు కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి.రామ్‌చంద్రం, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామ్స్ ప్రొఫెసర్ రాజేందర్ కట్ల విడుదల చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్‌ని కళాశాల అటానమస్ సెమిస్టర్ పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించినందుకు కాకతీయ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కే. ప్రతాప్‌రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ ఫలితాల వివరాలు తెలిపారు. బి.ఎస్.సిలో 41.74శాతం, బి.ఏలో 51.85శాతం, బి.కామ్‌లో 39.02శాతం, ఓవరాల్‌గా 42.62శాతం ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. ఈ ఫలితాలు క్యూఆర్ కోడ్, లింక్ ద్వారా అందుబాటులో కళాశాల వెబ్సైట్ లో అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ కళాశాల విద్య కమీషనర్ ఎ.శ్రీదేవసేన, జాయింట్ డైరెక్టర్ ప్రొఫెసర్ రాజేందర్ సింగ్, జాయింట్ డైరెక్టర్ ప్రొఫెసర్ బాల భాస్కర్, అందించిన సహాయ సహకారాలకు ధన్యవాదాలు తెలిపారు. ఫలితాల విడుదల ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్‌తోపాటు పరీక్షల నియంత్రణ అధికారి ఎస్. కమలాకర్, అదనపు పరీక్షల నియంత్రణ అధికారి డా.రాజీరు, డా. భద్రు స్టాఫ్ సెక్రటరీ రహీముద్దీన్ పాల్గొన్నారు.

# వైభవంగా గురు పూజోత్సవం

- గురువే నిత్య ఆరాధ్యుడు

- మోహనకృష్ణ భార్గవ

*జనగామ కల్చరల్, జూలై 10 (ప్రభాతవార్త :*

సనాతన వైదిక సంస్కృతిలో గురువే నిత్య ఆరాధ్యుడని, పరబ్రహ్మ స్వరూపమని మోహనకృష్ణ భార్గవ అన్నారు. గురువారం ఆషాఢమాస శుద్ధ పౌర్ణమి సందర్భంగా విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో స్థానిక శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో గురుపౌర్ణమి వేడుకలు నిర్వహించారు. భగవాన్ శ్రీ వేద వ్యాస మహర్షి చిత్రపటాన్ని ఏర్పాటు చేసి, ముందు ప్రధాన కలశస్థాపన చేసి వ్యాసుల వారు, నవబ్రహ్మలు, సప్తర్షులను, గురుపరంపరా ఆచార్యులను ఆవాహన చేసి అష్టోత్తర శతనామాలతో, మహా నీరాజనం, మహా మంత్రపుష్పాలతో ఆరాధన జరిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వేదవ్యాస మహర్షిని ఆరాధించారు. అనంతరం జిల్లా



ప్రధాన కార్యదర్శి మోహనకృష్ణ మాట్లాడుతూ సాక్షాత్ నారాయణుడి అంశగా జన్మించిన కృష్ణద్వైపాయనుడు వేదాన్ని సులభతరం చేసి ఋగ్వేద యజుర్వేద సామ అథర్వణ వేదాలుగా విభజించారని, అంతేకాకుండా అష్టాదశ పురాణాలను, అనేక ధర్మశాస్త్రాలను, బ్రహ్మసూత్రాలను రచించి అందించారని, వారి బోధనలే సనాతన వైదిక సంస్కృతికి పునాదులుగా నిలిచాయని అన్నారు. మహర్షులు చూపిన బాటలో ధర్మాన్ని అనుసరించడం ద్వారా విలువలతో కూడిన జీవితాన్ని పొందగలమని, ధర్మార్థ కామ్యమోక్షాలనే చతుర్విధ పురుషార్థాలను జయించడానికి, జీవిత సాఫల్యత పొందడానికి వైదిక ధర్మ సూత్రాలు దోహదపడతాయని అన్నారు. జన్మతః మనందరం ఋషి ఋణగ్రస్తులము అవుతామని వారి ఋణాన్ని తీర్చుకోవడానికి నిరంతరం మహర్షులను, ఆచార్యులను, గురువులను ఆరాధించాలని అన్నారు. అనేక ధార్మిక విషయాల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో విహెచ్పీ జిల్లా ఉపాధ్యక్షులు పాశం శ్రీశైలం, బచ్చు బాలనారాయణ, పట్టణ కోశాధికారి కుందారపు భైరునాథ్, కార్యదర్శి చిలువేరు హర్షవర్ధన్, సభ్యులు ఉల్లెంగుల రాజు, అంచూరి రమేష్, కందాడి యాదగిరి, యెలసాని కృష్ణమూర్తి, రాంబాబు, చంద్రమౌళి, సత్యం, సంపత్ గౌడ్, వివేక్, పోచన్న, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## నిడిగొండలో చైన్ స్నాచింగ్

*రఘునాథపల్లి, జూలై 10 (ప్రభాతవార్త :*

జనగామ జిల్లా రఘునాథపల్లిలో చైన్‌స్నాచర్స్ కలకలం సృష్టించారు. మండలంలోని జాతీయ రహదారి పక్కనే ఉన్న నిడిగొండకు చెందిన పెద్దగోని సుజాత అనే మహిళ గురువారం ఉదయం ఇంటిముందు గడ్డి తీస్తుండగా ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు బైక్‌పై వచ్చి మెడలోని రెండు తులాల బంగారు గొలుసును అపహరించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు ఘటన స్థలానికి రూరల్ సీఐ ఎడబెల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎస్సై నరేష్ యాదవ్ దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రారంభమైన వాయిస్ ఫర్ చేంజ్ ఆర్గనైజషన్ తరగతులు

*జనగామ టౌన్, జూలై 10 (ప్రభాతవార్త :*



జనగామ జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ బాలుర గిరిజన ఆశ్రమపాఠశాలలోని 8, 9వ తరగతి విద్యార్థులకు వివిధ అంశాలలో వారిని సంపూర్ణంగా తీర్చిదిద్దడంకోసం తెలంగాణ గిరిజన అభివృద్ధి సంస్థ వారు వాయిస్ ఫర్ చేంజ్ అనే సంస్థ ఈ కార్యక్రమాన్ని జిల్లాలోని అన్నీ గిరిజన విద్యాసంస్థల్లో గురువారం ప్రారంభించారు. ఇందులో భాగంగా జనగామలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జె.లచ్చిరాం, స్టాఫ్ సెక్రటరీ బి.వాసు, వాయిస్ ఫర్ ఆర్గనైజేషన్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా 8, 9వ తరగతి విద్యార్థులకు ఇంగ్లీష్ మీద అవగాహన, బాలబాలికల మధ్య సమ భావన, కౌమారదశలో విద్యార్థులలో వచ్చే మార్పుల గురించి, లైంగికవిద్య గురించి, సమాజంలో విద్యార్థులపట్ల జరుగుతున్న హింస గురించి, లైఫ్ స్కిల్స్, ఇలా అన్ని అంశాలలో విద్యార్థులను సంపూర్ణంగా తీర్చిదిద్దడంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమాన్ని విద్యార్థులకు సంపూర్ణంగా వినియోగించుకొని జీవితంలో అద్భుత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పి.రతన్ సింగ్, వాయిస్ ఫర్ చేంజ్ కౌన్సిలర్ హరి ప్రసాద్, ఎల్.రాములు, ఎల్.పరమేశ్వర్, బి.శత్రు, జే.ఉపేందర్, ఎల్.రాజయ్య, జి. వీరన్న, జి.సారయ్య, బి.స్వరూప, జి.స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## షెడ్యూల్డ్‌కులముల హాస్టల్‌లో అడ్మీషన్లు ప్రారంభం

*బచ్చన్నపేట, జూలై 10 (ప్రభాతవార్త :*



షెడ్యూల్డ్ అభివృద్ధిశాఖ బచ్చన్నపేట ప్రభుత్వ బాలుర వసతి గృహంలో ఆడ్మిషన్లు ప్రారంభమయ్యాయని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి అని ప్రభుత్వ బాలుర వసతి గృహం వార్డెన్ మహేందర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2025-26 విద్యాసంవత్సరంగాను షెడ్యూల్ అభివృద్ధి శాఖ బచ్చన్నపేట ప్రభుత్వ బాలుర వసతి గృహంలో షెడ్యూల్ కులముల విద్యార్థులకు అడ్మిషన్ కొరకు ఆహ్వానించడం జరుగుతుందన్నారు. షెడ్యూల్ కులముల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి అని అన్నారు. పూర్తి వివరాలకు బచ్చన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు ఎదురుగా ప్రభుత్వ బాలుర వసతి గృహంలో సంప్రదించగలరని ప్రకటనలో పేర్కొన్నారు.

## ఘనంగా గురుపూర్ణిమ వేడుకలు

*నర్మెట, జూలై 10 (ప్రభాతవార్త :*



నర్మెట మండలకేంద్రంతోపాటు పలు గ్రామాలలో గురుపూర్ణిమను పురస్కరించుకొని భక్తులు గురువారం ఆలయాల్లో ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించి అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఉదయం నుండి ఆలయాల్లో ప్రత్యేక అలంకరణలు క్షీరాభిషేకాలు నిర్వహించారు. మండలకేంద్రంలోని ఆలయంలో భూస అంజయ్య కుటుంబ సభ్యులతో కలిసి భక్తులకు మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో ప్రయాగ నాగభూషణ శర్మ, ఆలయ కమిటీ భక్తులు చింతకింది సురేష్ కమలాకర్ రెడ్డి, గజ్జెల్లి శ్రీశైలం, సరాబు మధు, దన్నారపు మురళి, మల్లాడి కృష్ణారెడ్డి, మేతుకు మధు, చెప్యాల మహిపాల్‌రెడ్డి, ప్రజ్ఞాపూర్ అంజయ్య, సాంబార్ యాదగిరి, బైరగోని రాజు, పజ్జూరి మనోహర్ గుప్తా, మల్లాడి శ్రీధర్‌రెడ్డి, బై రోజు భద్రమ్మ, పద్మ, గుర్రాల గాలమ్మ, బూస రేణుక, ప్రవీణ్ కుమార్, మహేశ్వరం శ్రీనివాస్, చింతకింది రమేష్, గోపగాని పద్మ, తదితరులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటాలి

*స్టేషన్‌ఘన్‌పూర్, జూలై 10 (ప్రభాతవార్త :*

మొక్కలు నాటడం విద్యార్థులు అలవాటుగా మార్చుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ తెలిపారు. గురువారం స్టేషన్‌ఘన్పూర్‌లోని తెలంగాణ రాష్ట్ర మైనారిటీ గురుకుల పాఠశాల కళాశాలలో చేపట్టిన వన మహోత్సవం 2025 పురస్కరించుకొని సంబంధిత అధికారులు పాల్గొనగా విద్యార్థినులతో కలిసి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ మొక్కలు నాటి స్ఫూర్తి కల్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మొక్కలు నాటడం విద్యార్థులు అలవాటుగా మార్చుకోవాలి అన్నారు. జిల్లాలో వనమహోత్సవం కింద 30లక్షల 50 వేలు మొక్కలు లక్ష్యంగా పెట్టుకున్నామని తెలియజేశారు. రాష్ట్రవ్యాప్తంగా పచ్చదనాన్ని పెంచి కాలుష్యాన్ని నివారించేందుకు మొక్కలు నాటవలసిన ఆవశ్యకత ఉందన్నారు వేప, గుల్ మోహార్, సీతాఫలం, అల్లనేరేడు, చింత, కానుగ తదితర మొక్కలను ఎక్కువగా నాటాలన్నారు. జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి డాక్టర్ బి విక్రమ్ కుమార్ మైనార్టీ స్కూల్ ప్రిన్సిపాల్ మాధవిలత స్కూల్ సిబ్బంది విద్యార్థినీలు పాల్గొన్నారు.



## విద్యార్థుల క్రీడాభివృద్ధికి రూ.25వేల విరాళం అందచేత

- విద్యార్థుల భవిష్యత్ నిర్మాణంలో ప్రతీఒక్కరూ భాగస్వాములు కావాలి

- ప్రధానోపాధ్యాయులు పి.శోభన్‌బాబు

*రఘునాథపల్లి, జూలై 10 (ప్రభాతవార్త :*



ప్రతీ ఒక్కరూ సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చి విద్యార్థుల భవిష్యత్ నిర్మాణంలో భాగస్వాములు కావాలని అశ్వరావుపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.శోభన్‌బాబు కోరారు. రఘునాథపల్లి మండలంలోని అశ్వరావుపల్లి పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల క్రీడా అభివృద్ధి కోసం గురువారం స్థానిక ప్రముఖులు, న్యాయవాది పొట్లపల్లి వరప్రసాద్‌రావు రూ.25వేలు విరాళంగా అందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.శోభన్ బాబు మాట్లాడుతూ "సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చి ప్రతీఒక్కరూ విద్యార్థుల భవిష్యత్ నిర్మాణంలో భాగస్వాములు కావాలని, పొట్లపల్లి వరప్రసాద్‌రావు మాపాఠశాల విద్యార్థుల క్రీడాఅభివృద్ధి కోసం ఇచ్చిన రూ.25వేలు విరాళం ఎంతో విలువైనదని తెలియచేశారు. వారి సహకారం విద్యార్థులలో స్ఫూర్తిని కలిగించడమే కాక, సమాజానికి మంచి పౌరులుగా ఎదగటానికి దోహదపడుతుందన్నారు. ఇలాంటి విరాళాలు మా పాఠశాల విద్యార్థులలో స్ఫూర్తిని నింపుతాయని తెలియచేశారు. క్రీడారంగంలో అభివృద్ధికి ఇది ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈసందర్భంగా వరప్రసాద్ రావుకు పాఠశాల తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## దేవాదుల జలాలతో చెరువులను నింపాలి

*బచ్చన్నపేట, జూలై 10 (ప్రభాతవార్త :*



దేవాదుల జలాలతో బచ్చన్నపేట చెరువులను నింపాలని జనగామ జిల్లా రైతుబంధు సమితి మాజీ అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి అన్నారు. జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు బచ్చన్నపేట మండలంలోని అన్ని చెరువులను గోదావరి జలాలతో నింపాలని దేవాదుల పంపింగ్ ఏఈ కి జనగామ జిల్లా రైతుబంధు సమితి మాజీ అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బొడిగం చంద్రారెడ్డి, బచ్చన్నపేట మండల మాజీ వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్‌రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ కానుగంటి బాలచందర్ కలసి వినతి పత్రం అందజేసి గోదావరి జలాలతో బచ్చన్నపేట మండలంలోని అన్ని గ్రామాల చెరువులను వెంటనే నింపాలని వారు డిమాండ్ చేశారు.

# ముఖ్యమంత్రి ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం

చెన్నారావుపేట, జులై 10, ప్రభాతవార్త

మండలంలోని అక్కల్‌చెడ గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చిత్రపటాలకు కాంగ్రెస్ నాయకులు గురువారం పాలాభిషేకం నిర్వహించారు. ఇచ్చిన హామి మేరకు ఇందిరమ్మ ఇండ్లు ప్రభుత్వం మంజూరి చేయడంతో లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఈ మేరకు గ్రామ పార్టీ అధ్యక్షులు పులుచేరు రాజేందర్ ఆధ్వర్యంలో బానాసంచాపేల్చి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల పార్టీ అధ్యక్షుడు భూక్య గోపాల్‌నాయక్ మాట్లాడుతూ దశాబ్దాల పేదల కళ సాకారం అయిందన్నారు. రానున్న రోజుల్లో అర్హులైన వారందరికి ఇండ్లు మంజూరి చేయడమే ప్రభుత్వ



లక్ష్యమన్నారు. ఎమ్మెల్యే సహకారంతో మరెన్నో పథకాలు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తూటి పావని రమేష్, మాజీ ఉపసర్పంచ్ బానోతు వీరన్ననాయక్, మాజి ఎంపిటిసి ఆవుల రాములు, తిరుపతిరెడ్డి, లావుడ్య వెంకన్న, బోనగిరి స్వామి, వీరు, భద్రు, చందర్, శ్రీనివాస్‌రెడ్డి, రామ్‌సింగ్, కిషోర్, మధుగౌడ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే బోడమాణిక్యతండాలో అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఇందులో మండల ఉపాధ్యక్షులు భూక్య మోహన్‌నాయక్, జిల్లా కార్యదర్శి మొగిళి వెంకటరెడ్డి, మాజీ ఎంపిపి కేతిడి వీరారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి యాకయ్యగౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్లు సిద్దెన రమేష్, తప్పెట రమేష్, మాజీ ఎంపిటిసి రమాబాయి మహబూబ్‌సింగ్, యూత్ అద్యక్షుడు బండి హరీష్, కనకమల్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఒకటో వార్డులో గుంతలు పూడ్చించిన వార్డు ఇంచార్జి

నర్సంపేట, జులై 10, ప్రభాతవార్త



పట్టణంలోని ఒకటో వార్డు పరిధిలో వర్షాలతో గుంతల బయంగా ఉన్న రోడ్లలో బ్రహ్మంగారి వీధి, మార్కండేయ కాలనీలో వర్షాలతోటి రోడ్లు మొత్తం ధ్వంసం అయినందున అట్టి రోడ్లలో నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు మున్సిపాలిటీ నిధులను ప్రజలను నిత్యం నడుస్తూ ఇబ్బందులకు గురవుతున్న రోడ్లలో గుంతలను పూడ్చడం కోసం కంకర డస్ట్ కలిపి బొదలను పూర్చడం జరిగిందని ఒకటో వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి తెలిపారు.

## ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

### -సాయిబాబా దేవాలయంలో మహాన్నదాన కార్యక్రమం

నల్లబెల్లి, జులై 10, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని సాయిబాబా దేవాలయంలో గురువారం గురుపౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు, హోమాలు, మహాన్నదాన కార్యక్రమం చేపట్టారు. వేకువ జామునుండే దేవాలయానికి భక్తులు పోటెత్తడంతో సాయిబాబా సహిత సకల దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రసాద వితరణ చేపట్టినట్లు దేవాలయ నిర్వాహకుడు కొత్తపెల్లి జీవన్ పేర్కొన్నారు. అనంతరం భజన సంకీర్తన కార్యక్రమం చేపట్టి దాతల సహకారంతో మహాన్నదాన కార్యక్రమం విభూది వితరణ కార్యక్రమం చేపట్టినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులే కాక పరిసరాల గ్రామాల భక్తులు భజన మండలి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## దుగ్గొండిలో ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

దుగ్గొండి, జులై 10, ప్రభాతవార్త



మండల కేంద్రంలో గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా గురువారం నిర్వహించారు. దేవుల్లపల్లి సదానందం రాజమణి దంపతుల ఆధ్వర్యంలో గురుపౌర్ణమి వేడుకలు నిర్వహించారు. ఆశాడ మాసం సందర్భంగా భక్తులు సాయిబాబాకు పూజలు చేసి మొక్కులు అప్పుచెప్పుకుంటారు. ఉపవాసాలు, ఉంటారు. అనంతరం భక్త భజన మండలి సాయిబాబాకు భజనలు చేశారు. మహాన్నదాన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో పొగాకు సీతరాములు, పొగాకు మొగిళి, కక్కెర్ల శ్రీవాణి, పోలోజు సంధ్య, లింగమూర్తి, రాజేశ్వర్‌రావు, మల్లిఖార్జున్, కక్కెర్ల బాబు, పోలోజు సాంబాచారి, శ్రీనివాస్‌రెడ్డి, సాంబయ్య, మురళి, రవి, దేవేందర్, కవిత, రజిత, రవి, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ మోసాల భారిన పడవద్దు: ఎస్ఐ గోవర్ధన్

నల్లబెల్లి, జులై 10, ప్రభాతవార్త



విద్యార్థులు ఆన్‌లైన్ బెట్టింగ్ గేమ్స్‌కు అలవాటు పడకుండా సైబర్ మోసాల భారిన పడకుండా ఉన్నత చదువుల వైపు అడుగులు వేయాలని స్థానిక ఎస్ఐ వీ.గోవర్ధన్, విద్యార్థులకు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల గురుకుల విద్యాలయంలో ప్రత్యేకాధికారి సునిత అధ్యక్షతన వరంగల్ పోలీస్ కమీషనర్ సన్‌ప్రీత్‌సింగ్ ఆదేశాల మేరకు పోలిసు జాగృతి కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాగృతి బృంద కళాకారులు సైబర్ నేరాల పట్ల గంజాయి, డ్రగ్స్ గుట్కా ఆన్‌లైన్ బెట్టింగ్ గేమ్‌ల వల్ల జరిగే పరిణామాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎస్ఐ గోవర్ధన్ మాట్లాడుతూ విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి కష్టపడి ఇష్టంగా చదువుకొని ఆటపాటలతో దిశా నిర్దేశాన్ని ఉపాధ్యాయుల సూచన మేరకు ఎంచుకొని సమాజంలో సుస్థిర స్థానం కల్పించుకునేందుకు విద్యార్థి దశ నుండే ముందడుగు వేయాలని ఆయన సూచించారు. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు డాయల్ 100 కి కాల్ చేయాలని ఆయన సూచించారు. ఈవిటీజింగ్, హ్యూమన్ ట్రాఫికింగ్ గురించి విద్యార్థులకు అవగాహన కల్పించి తల్లిదండ్రులు చెప్పిన మాటలు వినేలా ఉండాలని ఆయన పేర్కొన్నారు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే హెల్ప్‌లైన్ నెంబర్ 1930కి కాల్ చేసి తక్షణ న్యాయం పొందాలని ఆయన తెలిపారు. మత్తు పదార్థాలు, మారక ద్రవ్యాలకు దూరంగా ఉండేలా విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. స్థానిక ఏఎస్ఐ లక్ష్మారెడ్డి, ఉపాధ్యాయ సిబ్బంది, పోలిస్ సిబ్బంది, కళాబృందం ఇంచార్జి ఏఎస్ఐ నాగమణి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టరేట్ అందుకున్న కార్యదర్శికి ఘన సన్మానం

నల్లబెల్లి, జులై 10, ప్రభాతవార్త



మండలంలో ని నాగరాజు పల్లి పంచాయతీ కార్యదర్శి విష్ణు ఇటీవల రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ చేతుల మీదుగా డాక్టరేట్ అందుకోవడంతో ఆయనను స్థానిక తహసీల్దార్ ముప్పు కృష్ణ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. విద్య అనేది తరుగని గని అని ఎవరు దొంగలించలేనిదని ప్రతి వ్యక్తి ఆయా శాఖలలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే కేవలం కష్టపడి ఇష్టంగా చదువుకుంటేనే సాధ్యమవుతుందని తహసీల్దార్ కృష్ణ పేర్కొన్నారు. రాభోయే రోజుల్లో కార్యదర్శి విష్ణు మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన సూచించారు. తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య, స్థానిక గిర్దావర్ కార్తీక్, ఏఆర్ఐ చామంతి, సీనియర్ సహాయకులు ఎండి సలీమ్, జూనియర్ సహాయకులు ప్రవీణ్, మాలమహానాడు మండల ప్రధాన కార్యదర్శి దార రవికుమార్, తహసీల్దార్ సిబ్బంది పాల్గొన్నారు.




## రుణాలు ఇవ్వడం లేదంటూ రైతుల ఆవేదన

చెన్నారావుపేట, జులై 10, ప్రభాతవార్త



మాఫీ అయిన పంట రుణాలు తిరిగి తమకు ఇవ్వడం లేదంటూ పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేసిన సంఘటన చెన్నారావుపేటలో గురువారం నెలకొంది. సొసైటి పరిధిలోని గొల్లపల్లి మల్లస్వామి, గుగులోతు రాజు, కన్నం ప్రభాకర్, దరంసోతు సక్రు, బిక్య, అల్యాలతో పాటు మరికొంత మంది రైతులు చెన్నారావుపేట సహకార సంఘంలో సభ్యులుగా ఉన్నారు. వారికి గత జనవరిలో రుణమాఫీ జరుగడంతో తిరిగి సహకార సంఘం కొత్త రుణాలు ఇవ్వాల్సి ఉంది. కాగా తిరిగి రుణాలు ఇవ్వాలంటూ పలుమార్లు సహకార సంఘానికి వెళ్లిన ఫలితం లేదని రైతులు పేర్కొన్నారు. రేపు ఇస్తామని చెపుతూ తమలను ఇబ్బందులను పెడుతున్నారన్నారు. మిగతా రైతులకు కొత్త రుణాలు వచ్చి తమకు మాత్రం రావడం లేదన్నారు. దీనిపై సహకార సంఘ బాధ్యులను అడిగినా పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా సంబంధిత జిల్లా అధికారులు స్పందించి రుణాలు అందేలా చూడాలని వారు వేడుకున్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఫలితాలు విడుదల

నర్సంపేట, జులై 10, ప్రభాతవార్త



పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల(అటానమస్) నర్సంపేటలో మే నెలలో నిర్వహించిన బీఏ, బీకామ్, బీఎస్సీ(లైఫ్‌సైన్సెస్) బిఎస్‌సి ఫిజికల్ సైన్సెస్ రెండవ, నాల్గవ సెమిస్టార్ పరీక్షల ఫలితాలు కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి.రామ్‌చంద్రం, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామ్స్ ప్రొఫెసర్ రాజేందర్ కట్ల విడుదల చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫేసర్ మల్లం నవీన్‌ని కళాశాల అటానమస్ సెమిస్టార్ పరీక్షలను సమర్ధవంతంగా నిర్వహించినందుకు కాకతీయ విశ్వవిద్యాల వైస్ చాన్సలర్ ప్రొఫేసర్ కే.ప్రతాప్‌రెడ్డి అభినందించారు. కళాశాల మార్కులు అత్యుత్తమ మార్కులు సాధించారన్నారు. ఈ సందర్భంగా పలు కోర్సుల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మల్లం నవీన్‌తో పాటు పరీక్షల నియంత్రణ అధికారి ఎస్.కమలాకర్, అదనపు పరీక్షల నియంత్రణ అధికారి డా.రాజీరు, డా.భద్రు, స్టాఫ్ సెక్రటరీ రహీముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళాభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన

నర్సంపేట, జులై 10, ప్రభాతవార్త

పట్టణ పరిధిలోని మహేశ్వరం గ్రామ పంచాయతీ ఆవరణంలో ఐకేపి ఆధ్వర్యంలో మహిళాభివృద్ధి కార్యక్రమాలపై కళాబృందంచే అవగాహన పరిచారు. సెర్ప్ ద్వారా చేపట్టుచున్న అన్ని రకాల కార్యక్రమాల గూర్చి పాటల రూపంలో వారు పాడి వినిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు మహిళల కోసం ప్రత్యేకంగా నిర్వహిస్తున్న అభివృద్ధి పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థిక పురోగతి సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌హెచ్‌జీఎస్ వీవో సభ్యులు, లీడర్స్, వీవెఎస్, సీసీ, ఏపీఎం తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ వైద్యం పట్ల కాంగ్రెస్ చిన్న చూపు

**మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి**

**సివిల్ ఆసుపత్రి సందర్శన**

**నిరాహార దీక్షకు వెనుకాడేది లేదు**

**యూరియా కొరతను**

**తీర్చాలని డిమాండ్**



*చిట్యాల, జూలై 10 ప్రభాతవా ర్త :*

కాంగ్రెస్ ప్రభుత్వం వైద్య సేవల పట్ల పూర్తిగా నిరక్ష్యం వహిస్తుందని , వైద్యుల కొరతను తీర్చి ప్రభుత్వ వైద్యాన్ని నిరుపేదలకు అందించాలని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు మండల కేంద్రంలోని సివిల్ ఆస్పత్రిని ఆయన గురువారం నాయకులతో కలిసి సందర్శించారు. రోగులను పరామర్శించి, ప్రభుత్వ వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. వైద్యుల, సిబ్బంది వివరాలను సూపర్డెంట్ శ్రీకాంత్ ను అడిగి తెలుసుకున్నారు. వైద్యుల కొరత ఉందని తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ కు ఫోన్ చేసి వైద్యుల కొరత , ఆసుపత్రి దుస్థితిపై కలెక్టర్ కు వివరించారు. త్వరలో వైద్యుల కొరత తీర్చడానికి ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బి ఆర్ ఎస్ ప్రభుత్వ ఆయాములో రోగులకు ప్రభుత్వ ఆసుపత్రులను అందుబాటులోకి తీసుకువచ్చి మెరుగైన సేవలను అందించడం జరిగిందని చెప్పారు. గతంలో సివిల్ ఆసుపత్రిలో ప్రతిరోజు ఐదు నుంచి ఆరు డెలివరీలు అయ్యేవని తెలిపారు. ప్రస్తుతం ప్రసూతి సేవలు పూర్తిగా నిలిచిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. వైద్య సేవల కోసం ఆసుపత్రికి వచ్చే రోగులను వైద్యులు లేకపోవడంతో ఎంజీఎం, భూపాలపల్లి వంద పడగల ఆసుపత్రులకు రెఫర్ చేస్తున్నట్లు ఆయన ఆరోపించారు. ప్రసూతి సేవలు నిలిచిపోవడంతో కెసిఆర్ ఇట్లు మూలన పడ్డాయని అన్నారు. వైద్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ స్పందించి రానున్న వర్షాకాల సీజన్ వ్యాధులను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ వైద్య సేవలపై సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేసి వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని సివిల్ ఆసుపత్రి పై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించకపోతే ఆస్పత్రి ఎదుట నిరాహార దీక్ష చేపడతానని హెచ్చరించారు. అనంతరం నాయకులు, రైతులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. వానాకాలం పంటల సాగుపై రైతన్నలు దృష్టి సారించారని, రైతులకు అందుబాటులో యూరియా లేకపోవడం వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు చెప్పారు. యూరియా కొరత లేకుండా ప్రభుత్వం అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. అలాగే అకాల వర్షాలతో దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం ప్రతి రైతుకు అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు అల్లం రవీందర్, పిఎసిఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్ట సురేష్ బాబు, యూత్ మండల అధ్యక్షుడు తౌటం నవీన్ ,కేటీఆర్ యువసేన మండల అధ్యక్షుడు మురహరి తిరుపతి, ప్రధాన కార్యదర్శి ఏరుకొండ రాజేందర్, రవీందర్ రావు,టౌన్ అధ్యక్షుడు బుర్ర శ్రీధర్, జిల్లా, మండల నాయకులు పాండ్రాల వీరాస్వామి, పెరుమాండ్ల రవీందర్, చిలుముల రమణాచారి, ఏలేటి రాజు, దామెర రాజు, కాట్రేవుల కుమార్, మూసాపురి రవీందర్, పిట్టల రాజమోళి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫ్లయాస్ బ్రిక్స్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా మధు వంశీకృష్ణ

*చిట్యాల, జూలై 10 ప్రభాతవార్త :*



సాయి గణపతి ఫ్లెయాస్ బ్రిక్స్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా మండలంలోని చింతకుంట రామయ్య పల్లికి చెందిన మాజీ సర్పంచ్, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి, ఎమ్మెస్ రావు ఫ్లై యాష్ బ్రిక్స్ ఓనర్ ముకిరాల మధు వంశీకృష్ణ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రేగొండ మండలం కొడవటంచలో భూపాలపల్లి, ములుగు జిల్లాలకు చెందిన ఓనర్స్ అసోసియేషన్ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా చిరురాల రవీందర్ రెడ్డి, కోశాధికారి గా బొమ్మినేని రాజిరెడ్డి, ఉపాధ్యక్షులుగా బోయిన వినోద్ కుమార్, రామిడి కృష్ణారెడ్డి, చిరురాల ఆనందం, గౌరవ అధ్యక్షులుగా వేణుగోపాలస్వామి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు కమిటీ అధ్యక్షుడు మధు వంశీకృష్ణ తెలిపారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని సభ్యులు శాలువాలతో సన్మానించారు.

## దత్తాత్రేయ స్వామి ఆలయంలో గురు పౌర్ణమి వేడుకలు

*కాళేశ్వరం, జూలై 10, ప్రభాతవార్త*



కాళేశ్వరం శ్రీకాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానం యొక్క అనుబంధ దేవాలయమైన శ్రీదత్తాత్రేయ స్వామి దేవాలయంలో గురు పౌర్ణమి సందర్భంగా ఉదయం 10 గంటల నుండి ఉప ప్రధాన అర్చకులు పనకంటి పనింద్ర శర్మ ఆధ్వర్యంలో అర్చకులు , వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈకార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణాధికారి ఎస్. మహేష్. సూపరింటెండెంట్ బుర్రి శ్రీనివాస్, సిబ్బంది కాళేశ్వరం గ్రామస్తులు భక్తులు, శ్రీవల్లి సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు. పూజల అనంతరం భక్తులకు అర్చకులు ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదములు అందజేశారు

## సాయిబాబా దేవాలయంలో ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

**పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న**

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**భారీగా తరలివచ్చిన భక్తులు**

*గణపురం జులై 10 ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని శ్రీ గణపతి దత్తాత్రేయ సహిత సాయిబాబా దేవాలయం లో గురుపౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఉదయం గణపతి పూజ అభిషేకం అనంతరం భక్తులు పెద్ద సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా భూపాలపల్లి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ ఎలాంటి లాభాపేక్ష, ఏది ఆశించకుండా గురువు తన శిష్యుడికి విద్యను నేర్పిస్తారని. దాంతో శిష్యుడు తన సర్వస్వం గురువుకే అంకితం చేస్తాడని అన్నారు. ఇదీ గురు శిష్యుల సంబంధం, ఏ రకమైన పేగుబంధం లేని పరమాత్మ సంబంధమని పేర్కొన్నారు. గురువులను ప్రతి విద్యార్థి గౌరవించుకునేందుకు కృషి చేయాలని, అప్పుడే సంస్కారవంతమైన విద్య లభిస్తుందన్నారు. విద్యార్థులు గురువు బాటలో నడిస్తే భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలను అందుకునేందుకు వీలుంటుందని తెలిపారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ అర్చకులు వినయ్ భక్తులకు తీర్థ ప్రసాదాలను ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.





జయశంకర్ వార్త

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## నేడు డయల్ యువర్ డీఎం

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*



నేడు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహించనున్నట్లు భూపాలపల్లి ఆర్టీసీ డీఎం ఆమంచ ఇందు తెలిపారు. డిపో పరిధిలోని వివిధ మండలాల ప్రజలు, ఉద్యోగులు, విద్యార్థులు 99592 26707 నంబర్ కు ఫోన్ చేసి అమూల్యమైన సలహాలు, సూచనలు అందజేసి ఆర్టీసీ అభివృద్ధికి సహకరించాలని కోరారు.

## సివిల్ సర్వీస్ ఆప్టిట్యూడ్ టెస్ట్‌కు ఉచిత శిక్షణ

*భూపాలపల్లి రూరల్, జూలై 10, ప్రభాతవార్త:*

సివిల్ సర్వీస్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ఉచిత శిక్షణకు దరఖాస్తు చేసుకున్న వారు హాల్ టిక్కెట్స్ డౌన్ లోడ్ చేసుకోవాలి, 13.07.2025 అర్హత పరీక్ష ఉదయం 10.30 నుండి మద్యహన్నం 1.30 వరకు యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల హనుమకొండ సుబేదారి నందు నిర్వహించబడును.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్డ్ కులాల అధ్యయన కేంద్రం బంజార హిల్స్, హైదరాబాద్ నందు యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ (యు.పి.ఎస్.సి) సివిల్ సర్వీస్ ఆప్టిట్యూడ్ టెస్ట్ (సి.యస్.ఎ.టి) 202526 విద్యా సంవత్సరం ప్రవేశానికి సంబంధించి నిర్వహించే ప్రిలిమినరీ పరీక్షకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు టీఎస్ స్టడీ సర్కిల్ వెబ్ సైట్ నుండి జూలై 10.07.2025 రోజు నుంచి హాల్ టికెట్స్ డౌన్లోడ్ చేసుకోవచ్చు. ప్రవేశ పరీక్ష 13.07.2025 రోజున ఉదయం 10.30 నుండి మద్యహన్నం 1.30 వరకు యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల సుబేదారి నందు నిర్వహించబడును. ప్రవేశ పరీక్షలో పొందిన మెరిట్ ఆధారంగా అర్హులైన అభ్యర్థులకు ప్రవేశం కల్పించి యస్సీ స్టడీ సర్కిల్ బంజార హిల్స్ హైదరాబాద్ లో సివిల్ సర్వీస్ ప్రిలిమినరీ పరీక్షకు ఉచిత వసతి భోజనంతో కూడిన 10 మాసాల పాటు శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. కావునా అర్హులైన అభ్యర్థులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి యం. వెంకటేశ్వర్లు గారు ఒక ప్రకటనలో తెలిపారు.

## సింగరేణి డైరెక్టర్ ను కలిసిన నాయకులు

*భూపాలపల్లి, జూలై 10, ప్రభాతవార్త*



సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ డైరెక్టర్ గౌతమ్ ను తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నాయకులు గురువారం రామగుండం ఏరియా పర్యటన వచ్చిన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిశారు. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కేంద్ర కమిటీ నాయకులు రత్నం అవినాష్ భూపాలపల్లి బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ బడితల సమ్మయ్య మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా సింగరేణి కార్మికుల సంబంధించిన పలు సమస్యలను వివరించారు.

## విద్యుత్ షాక్ తో ఒకరు మృతి

*భూపాలపల్లి రూరల్, జూలై 10, ప్రభాతవార్త :*



భూపాలపల్లి మండలం ఎస్ఎం కొత్తపల్లిలో విద్యుత్ షాక్ తో అంకేశ్వరపు వెంకటస్వామి (45) అనే ప్రైవేటు హెల్పర్ విద్యుత్ శాఖ తో మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే భూపాలపల్లి మండలం ఎస్ఎం కొత్తపల్లి 33 బై 11 కెవి సబ్ స్టేషన్ మరమ్మత్తు రిపేర్ పనులు జరుగుతుండగా దూత్ పల్లి గ్రామానికి చెందిన ప్రైవేట్ హెల్పర్ గా పనిచేస్తున్న అంకేశ్వర వెంకటస్వామి విద్యుత్ షాక్ తో మృతి చెందాడు. మృతునికి కొడుకు, కూతురు, భార్య ఉన్నారు. సంఘటన స్థలానికి భూపాలపల్లి పోలీసులు చేరుకొని సంఘటన స్థలాన్ని పరిశీలించి మృతుని పోస్టుమార్టం నిమిత్తం వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నారు.

# మానుకోట అభివృద్ధి ప్రధాత ఎమ్మెల్యే మురళినాయక్

**-ఎమ్మెల్యే గురించి మాట్లాడే అర్హత మాజీమంత్రికి లేదు**

**-కేటీఆర్ కోసం ఖాళీ కూర్చితో చర్చకు ఆహ్వానం**

**-కాంగ్రెస్ జిల్లానాయకులు శంతన్ రామరాజు**

*మహబూబాబాద్ టౌన్,జూలై10,ప్రభాతవార్త:*

మహబూబాబాద్ నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ అని వారిని విమర్శించే అర్హత మాజీ మంత్రి సత్యవతిరాథోడ్‌కు లేదని జిల్లాకాంగ్రెస్‌పార్టీ నాయకులు శంతన్ రామరాజు అన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాజీమంత్రి సత్యవతిరాథోడ్ ఎమ్మెల్యే మురళినాయక్‌పై చేసిన విమర్శలను తిప్పికొట్టారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ పదేళ్లపాటు రాష్ట్రంలో విధ్వంస పాలన చేసిన మీరు ఎమ్మెల్యేపై అవాకులు, చెవాకులు పెలడం సిగ్గుచేటన్నారు. మంత్రిగా ఉన్న సమయంలో ఈ జిల్లాకు మీరు చేసిందేమిటో చెప్పాలన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని చెప్పులు లేకుండా తిరిగి బడుగు బలహీన వర్గాల ఆత్మగౌరవాన్ని ఆయన కాళ్లవద్ద తాకట్టు పెట్టిన ఘనత మీకే దక్కిందని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా నియోజకవర్గానికి 400కోట్ల నిధులు తెచ్చిన ఘనత ఎమ్మెల్యేకే దక్కిందన్నారు. కేసీఆర్, కేటీఆర్ మానుకోటకు వచ్చిన నేపథ్యంలో మానుకోటకు ఇచ్చిన 50కోట్లు, వార్డుల మౌలిక సదుపాయాల కోసం 1ఒక కోటి 98లక్షల రూపాయల జీవోలు ఉత్తుత్తివేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీరు చేసిన పాపాలే మీకు ఓటమిని తెచ్చిపెట్టాయన్నారు. కేసీఆర్ కుటుంబానికి కట్టుబానిసలా ఊడిగం చేసిన మీకు కాంగ్రెస్‌పార్టీని విమర్శించే నైతికత లేదన్నారు. నోరు అదుపులో పెట్టుకోవాలని, వచ్చే స్థానిక ఎన్నికల్లో మీ పార్టీ తరుపున నిలబడడానికి అభ్యర్థులు కూడా దొరకరన్నారు. ఊరుకు ఒక్కరిద్దరు బాగుపడితే అది బిఆర్ఎస్ పాలన అని, ఊరంగా బాగుపడితే అది కాంగ్రెస్ పాలన ఇందిరమ్మ రాజ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సత్యమనోరమ, కమ్మగాని కృష్ణమూర్తి, నారాయణసింగ్, వీరన్న, రాములునాయక్, హరిసింగ్, లకావత్ పద్మ, మల్లేష్, భూక్య లక్ష్మి, మాధవి, రాములు తదితరులు పాల్గొన్నారు.

## భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో గురుపౌర్ణమి వేడుకలు

*మహబూబాబాద్ టౌన్,జూలై10,ప్రభాతవార్త:*



భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో గురువారం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఆషాడమాసం శుద్ధ పౌర్ణమి వ్యాస మహర్షి జయంతి సందర్భంగా గురువందన చాత్రాభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను సన్మానించి విద్యార్థులను అభినందించారు. భారత్ వికాస్ పరిషత్ అధ్యక్షులు నాగరాజు మాట్లాడుతూ విద్యార్థుల్లో దేశభక్తి జాతీయత, మానవ విలువలను పెంపొందించడం కోసం భారత్ వికాస్ పరిషత్ పనిచేస్తుందన్నారు. విద్యార్థులను సక్రమమైన మార్గంలో తీర్చిదిద్ది ఉన్నత పౌరులుగా చేయడమే ఉపాధ్యాయుల ఆశయమన్నారు. రామకృష్ణ, జయప్రకాష్, ఎన్.ప్రభాకర్‌రెడ్డి, నాగేందర్, శ్రీనివాస్, గణేష్, కృష్ణ, వంకాయలపాటి లేనిన్‌బాబు, పున్నమిచంద్, మల్పాని పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షునిగా అనుమాల సిద్ధార్ధ

*మహబూబాబాద్ టౌన్,జూలై10,ప్రభాతవార్త:*

పద్మశాలి జిల్లా యువజన సంఘ్ జిల్లా అధ్యక్షునిగా అనుమాల సిదార్థను ఎన్నుకున్నట్లు సంఘం నాయకులు గద్దె రవి, చిలుకమారి వెంకటేశ్వర్లు, బొమ్మ వెంకటేశ్వర్లు, అనుమాల వెంకటేశ్వర్లు, చలమల్ల నారాయణలు తెలిపారు. గురువారం వారు మాట్లాడుతూ పద్మశాలి సంఘం జిల్లా యువజన చైతన్యం కోసం నూతన కమిటిని ఎన్నుకున్నట్లు తెలిపారు. సంఘం కార్యదర్శిగా గడీల వినోద్, కోశాధికారిగా మెతుకు భాస్కర్, ఉపాధ్యక్షునిగా బత్తుల కృష్ణను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కూరపాటి ఆదినారాయణ, కూరపాటి శ్రీను, కల్వకుంట్ల శ్రీను, మామిడాల శ్రీను, నక్క ఉపేందర్, శేఖర్, కైరంకొండ వీరన్న, మేక నరేందర్, రాపాక కృష్ణ, కండగట్ల కుమార్‌లు పాల్గొన్నారు.



## ఆయిల్‌ఫామ్ పంట సాగుపై దృష్టిసారించాలి

**-ఆయిల్‌ఫామ్ మొక్కలు నాటిన ఎమ్మెల్యే కోరం కనకయ్య**

*బయ్యారం,జూలై10,ప్రభాతవార్త:*



ఉద్యాన,పట్టు పరిశ్రమ తెలంగాణ రాష్ట్ర నూనెగింజల ఉత్పత్తిదారుల సహకార సమాఖ్య లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో గురువారం బయ్యారంలోని ఉప్పలపాడు గ్రామపంచాయతీలో గొల్లగూడెం గ్రామం వద్ద మెగా ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో భాగంగా ఆయిల్‌ఫామ్ మొక్కలు నాటడానికి ముఖ్య అతిధులుగా ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, సొసైటి చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి, సొసైటి డైరెక్టర్ గాదుల కేతమల్లు, ఎస్సై తిరుపతి, మాజీ సర్పంచ్ రాజు, వ్యవసాయ అధికారి రాంజీ, ఏఈవో అఖిల్, కర్నాకర్, కోడి అరుణ్, ప్రజాప్రతినిధులు, రైతులు, పెద్దఎత్తున తరలివచ్చి మెగా ప్లాంటేషన్‌ను విజయవంతం చేశారు. అనంతరం ఆయిల్‌ఫామ్ పంట లాభాల గురించి, ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీ వివరాలను ఎమ్మెల్యే గ్రామస్థులకు వివరించారు.

## ఇందిరమ్మ ఇండ్లు రాలేదని ప్రజల ఆందోళన

**-ఎమ్మెల్యే పర్యటను అడ్డగించిన గ్రామస్థులు**

*బయ్యారం,జూలై10,ప్రభాతవార్త:*



బయ్యారం మండల అభివృద్ధి పనుల్లో భాగంగా ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య గురువారం మండల పర్యటనకు వచ్చిన సందర్భంగా బాలాజీపేట గ్రామంలో తీత్రితండా, శోక్లతండ, వెంకట్రాంపురం గ్రామాల ప్రజలు మా గ్రామాల్లో అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లు ఎందుకు ఇవ్వలేదని, పక్షపాత దోరణి ఎందుకు చూపిస్తున్నారని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం లేదని ఎమ్మెల్యే ఎదుట ఆందోళన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న ఎస్సై తిరుపతి సిబ్బందితో ఆందోళన కారులను సముదాయించి అక్కడి నుండి పంపించారు. తహశీల్దారు నాగరాజు, ఎంపిడివో విజయలక్ష్మి, సిఐ రవికుమార్, ఇందిరమ్మ ఇళ్ల హౌసింగ్ సిబ్బంది, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

**మహబూబాబాద్ వార్త**

మహబూబాబాద్, తొర్రూరు

## చిన్నగూడూరు తహశీల్దారుగా సంపత్‌కుమార్

*చిన్నగూడూరు,జూలై10,ప్రభాతవార్త:*



చిన్నగూడూరు మండల తహశీల్దారుగా సంపత్‌కుమార్ గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీల్లో భాగంగా ఖమ్మం జిల్లా సింగరేణి మండలం నుండి చిన్నగూడూరు మండల తహశీల్దారుగా బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది నూతన తహశీల్దారుకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

*మహబూబాబాద్ టౌన్,ప్రభాతవార్త:*



మహబూబాబాద్ జిల్లాలో గురుపౌర్ణమి వేడుకలను గురువారం ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. ప్రతి సంవత్సరం ఆషాడ శుద్ధపౌర్ణమి రోజు, ఆదిగురువు వేదవ్యాసుని జన్మదినం సందర్భంగా ఈ గురుపౌర్ణమి వేడుకలను నిర్వహించుకుంటారు. ప్రతి ఒక్కరు తమ గురువులను, పెద్దలను ప్రత్యేకంగా పూజించుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక సాయిబాబా ఆలయంలో టిడిపి పార్లమెంట్ మాజీ అధికార ప్రతినిధి ప్రేమ్‌చంద్‌వ్యాస్, ప్రముఖ దంతవైద్యులు వీరన్ననాయక్, వంకాయలపాటి రామారావులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు త్రిపాఠి కృష్ణకిషోర్ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. భక్తులు భారీసంఖ్యలోపాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## మున్నేరు ప్రాజెక్టు సాదించే వరకు ఉద్యమిద్దాం

*గార్ల,జూలై10,ప్రభాతవార్త:*



మండలంలోని ముల్కనూరు సమీపంలో మున్నేరు ప్రాజెక్టు నిర్మాణాన్ని సాదించే వరకు ఉద్యమాన్ని ఆపేది లేదని మున్నేరు ప్రాజెక్టు జల సాధన కమిటీ కన్వీనర్ గౌని ఐలయ్య స్పష్టం చేశారు. స్థానిక మంగపతిరావు భవనంలో కందునూరి శ్రీనివాస్ అధ్యక్షతన గురువారం జరిగిన మున్నేరు ప్రాజెక్టు జల సాధన కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశంలో పలువురు వక్తలు మాట్లాడారు. ఈ సమావేశంలో అఖిలపక్ష నాయకులు కట్టెబోయిన శ్రీనివాస్, జడ సత్యనారాయణ, అలువాల సత్యవతి, గంగావత్ లక్ష్మణ్‌నాయక్, శీలంశెట్టి రమేష్, సక్రు, వెంకటేశ్వర్లు, వెంకన్న, లోకేశ్వరరావు, ఉమామహేశ్వరరావు, గోవింద్, సత్యంగౌడ్, షర్ఫుద్దిన్, టివివి రాష్ట్ర అధ్యక్షులు విశ్వ, రైతులు జాస్తి సత్యనారాయణ, లక్ష్మయ్య, బిక్షం తదితరులు పాల్గొన్నారు.

## బాల్యం నుండే బాధ్యతగా వ్యవహరించడం అలవర్చుకోవాలి

*గార్ల,జూలై10,ప్రభాతవార్త:*



బాల్య దశ నుండే బాధ్యతగా వ్యవహరించడం అలవర్చుకోవాలని విశ్వశాంతి విద్యాలయం కరస్పాండెంట్, సొసైటి చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ అన్నారు. గురువారం పాఠశాలలో నిర్వహించిన స్టూడెంట్ కౌన్సిల్ ఎలక్షన్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ క్రమశిక్షణ, విలువలతో పాటు బాధ్యతాయుతమైన విద్యను విద్యార్థులకు అందించాలన్నారు. ఎన్నిక విధానంతో విద్యార్థులలో ప్రశ్నించేతత్వం, నాయకత్వ లక్షణాల అలవాటుకు దోహదపడుతాయన్నారు. ప్రజాస్వామ్య బద్ధంగా పాఠశాలలో ఎన్నిక నిర్వహణ, పిల్లలకు అవగాహన కల్పించడం అభినందనీయం అన్నారు. కరస్పాండెంట్ బీరవెల్లి సంజీవరెడ్డి, ప్రిన్సిపల్ రమేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

నర్సింహులపేట,జులై 10,ప్రభాత వార్త



పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని ఎంపీడీవో కిన్నెర యాకయ్య,ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం సూపర్వైజర్ లు బీమా నాయక్,సుజాత అన్నారు.గురువారం మండల కేంద్రంలోని వడ్డెర కాలనీలో సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు.వర్షాకాలం సీజన్లో దోమలు పెరిగే ప్రాంతాలను శుభ్రంగా చేసుకోవాలని సూచించారు.నీరు నిల్వ లేకుండా ఇంటి పరిసరాల్లో వాడి పడేసిన కొబ్బరి బొండాలు,పూలకుండీలు,పాత రబ్బరు టైర్లు,వాటర్ కూలర్లలో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని,దోమల వల్ల మలేరియా,డెంగూ తదితర వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు,ఏం ఎల్ హెచ్ పి అన్వేష్,ఏ ఎన్ ఎం లు ప్రసన్న కుమరి,కృష్ణ వేణి,ఆశాలు వెంకట లక్ష్మి ౖ తదితరులు ఉన్నారు.

## ఆయిల్ ఫామ్ పంట సాగుతో అధిక లాభాలు

నరసింహుల పేట,జులై 10, ప్రభాతవార్త




ఆయిల్ ఫామ్ పంట సాగుతో రైతులు అధిక దిగుబడులు సాధించవచ్చునని మండల వ్యవసాయ శాఖ అధికారి వినయ్ కుమార్ రైతులకు సూచించారు. గురువారం మండల కేంద్రంలోని మెగా ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ మొక్కలు నాటే అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఆయిల్ ఫామ్ పంటకు సబ్సిడీ అందిస్తుందని కావున రైతులు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ వై అనిల్ ఏఈఓ కే కళ్యాణి రైతులు అశోక్ రెడ్డి నరసింహారెడ్డి మధుసూదన్ రెడ్డి గండి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘాలకు ప్రభుత్వం చేయూత

నరసింహుల పేట, జులై 10, ప్రభాతవార్త



మహిళా సంఘాలకు ప్రభుత్వం పెద్ద పీఠం వేయడం జరుగుతుందని సిసి బీముడు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని అఖిల గ్రామైక్య సంఘం మహిళా శక్తి సంబరాల్లో భాగంగా ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి అనంతరం మహిళా సంఘాలతో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మహిళా సంఘాల అభివృద్ధికి అనేక నిధులు కేటాయించి మహిళలు వ్యాపార రంగంలో రాణించాలని ఎలాంటి శరతులు లేకుండా రుణాలు గ్రూపుల ద్వారా రుణాలు అందించడం జరుగుతుందని ఆయన అన్నారు గ్రూపు సంఘం లీడర్లు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మీర్య తండాలో కరెంటు కష్టాలు

ఇనుగుర్తి ప్రభాతవార్త జూలై 10

అసలే వర్షాకాలం పొద్దు గూకుతే చాలు కరెంటు కష్టాలు మొదలవుతున్నాయని తండావాసుల ఆవేదన వ్యక్తం చేస్తున్న ఘటన వివరాల్లోకి వెళితే స్థానిక తండావాసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని మీర్య తండా గ్రామపంచాయతీ పరిధిలోని వీధిలైట్లు గత మూడు నెలలుగా వెలగటంలేదని రాత్రి అయితే చాలు బయటకు వెళ్లాలంటే నానా అవస్థలు పడుతున్నామని ఎప్పుడు ఏమి జరుగుతుందో తెలియని పరిస్థితిలో ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు పరిశీలించి మా సమస్యను పరిష్కరించాలని వేడుకుంటున్నారు

## నిరుపేదలకు వరం ముఖ్యమంత్రి సహాయ నిధి

, నర్సింహులపేట,జులై 10, ప్రభాత వార్త



నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ అని కాంగ్రెస్ పార్టీ నాయకులు సయ్యద్ రఫీ పాషా అన్నారు. గురువారం మండలంలోని పెద్దనాగరం గ్రామంలో ఇటీవల కాలంలో అనారోగ్య కారణాల మూలంగా ఆసుపత్రిలో చికిత్స పొంది ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం దరఖాస్తు చేసుకోగా అతి దరఖాస్తును ప్రభుత్వ వైపు డాక్టర్ రామచంద్రన్ నాయక్ ఆదేశాల మేరకు విడుదల కావడంతో నేడు అతి చెక్కును లబ్దలకు అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదల సంక్షేమం కోసం సీఎంఆర్ఎఫ్ నిధులు ఎంతో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బాణాల ప్రవీణ్ మండల నాయకులు సప్పిడి వెంకట్ రెడ్డి రమేష్ గౌరయ్య రమేష్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల సాధనకు ఉద్యమాలే శరణ్యం

తొర్రూరు జూలై 10 ప్రభాతవార్త.



తెలంగాణా రాష్ట్ర ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఉద్యమాలే దిక్కు అని టీపీటీఎఫ్ అధికారం మాస పత్రిక ఉపాధ్యాయ దర్శిని సంపాదక వర్గ సభ్యులు సూరం ఉపేందర్ రెడ్డి అన్నారు. గురువారం మండలం లోని తొర్రూరు, మాటేడు, పోలేపల్లి, చెర్లపాలెం, చీకటాయపాలెం, హరిపిరాల పాఠశాలల్లో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ విద్యారంగ సమస్యలు, ఉపాధ్యాయ పెండింగ్ సమస్యలైన సీపీఎస్ రద్దు, పెండింగ్ బిల్లుల చెల్లింపులు, సర్వీస్ రూల్స్ సాధన, నగదు రహిత వైద్య సేవల సాధన, 317 జీఓ సమస్య వంటి సమస్యల సాధనకు ఉద్యమాలే శరణ్యం అని అన్నారు. ఉపాధ్యాయులు పాఠశాలల సంరక్షనకి అంకితమై సమరశీల ఉద్యమాలకు సిద్ధంగా వుండాలని టీపీటీఎఫ్ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి తొర్రూరు మండల శాఖ ఆధ్యక్షులు కొండం జనార్దన్, ప్రధాన కార్యదర్శి కొలుపుల శ్రీనివాస్ లు అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు సబియా భాను,జ్యోతి, షహనాజ్ బేగం, విజయ, యాకూబీ, బాలూ నాయక్, వెంకటేశ్వర్లు,యాకమదు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డులు లబ్దిదారులకు అందేలా చేయాలి

దుగ్గొండి, జులై 10, ప్రభాతవార్త



అర్హులైన నిరుపేదలకు రేషన్ కార్డులు అందేలా చేయాలని తిమ్మంపేట మాజీ సర్పంచ్ టిజిఎ వరంగల్ జిల్లా అధ్యక్షుడు మోడెం విద్యాసాగర్ అన్నారు. మండలంలోని తిమ్మంపేట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఆధ్వర్యంలో హన్మకొండ పౌరసరఫరాల శాఖ వరంగల్ జిల్లా అధికారి కిష్టయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిమ్మంపేట గ్రామానికి చెందిన రేషన్ కార్డు లబ్ధిదారులు దాదాపుగా 200 మందికి పైగా ఉన్నారన్నారు. వీరందరు కూడా డిఎస్వో పెండింగ్ అని అన్లైన్లో చూపిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 14వ తేదిన నల్గొండలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా పంపిణి కార్యక్రమం చేపడుతుందన్నారు. రేషన్ కార్డు లబ్ధిదారుల అందరివి పెండింగ్ లేకుండా లబ్ధిదారులకు అందరికి రేషన్ కార్డులు వచ్చే విధంగా చేయాలన్నారు. సైట్ రావడం లేదని లబ్ధిదారులు మీ సేవల చుట్టు తిప్పడం సరికాదన్నారు. లబ్ధిదారులు రేషన్ కార్డు కోసం ఎంతో ఆశగా చూస్తున్నారన్నారు. వెంటనే అందేవిధంగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మామునూరి విజ్ఞేశ్వర్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## ఆయిల్ ఫామ్ సాగుతో మంచి లాభాలు

ఏఎంసీ, చైర్మన్ తిరుపతి రెడ్డి

తొర్రూరు జులై 10 తర్వాత వార్త



ఆయిల్ పామ్ సాగుతో మంచి లాభాలు లభిస్తున్నాయని,రైతులు దృష్టి సారించాలని తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి, తొర్రూరు పీఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్ లు తెలిపారు. గురువారం ఆయిల్ ఫామ్ మెగా ప్లాంటేషన్ మేళాలో భాగంగా మండలంలోని పత్తేపురం గ్రామంలో నాయిని శ్రీపాల్ రెడ్డి సాగు చేస్తున్న 30 ఎకరాలలో ఆయిల్ ఫామ్ మొక్కలను నాటారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగు పంటకు చీడ పురుగులు,కోతుల బెడద చాలా తక్కువగా ఉండటం వల్ల పంట నష్టాలు తగ్గుతుందన్నారు.సాగు ఖర్చులు తక్కువగా ఉండడంతో పాటు, తక్కువ శ్రమతో ఎక్కువ ఆదాయం అందించగలిగే ఈ పంట రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉందని తెలిపారు. రైతులు ప్రభుత్వం ప్రోత్సహిస్తున్న ఆయిల్ పామ్ సాగు రైతుల ఆర్థిక స్థితిని మెరుగుపరిచేందుకు కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ఆయిల్ పామ్ సాగు ప్రాంతాలలో అవసరమైన సాంకేతిక మార్గదర్శకాలు, ఎరువులు,నీటి వనరుల వినియోగంపై విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు.రైతులు ఆయిల్ పామ్ సాగుపై దృష్టి సారించితే పాత పంటల భరోసా కన్నా ఎక్కువ స్థిరమైన ఆదాయాన్ని పొందుతారని అన్నారు.తద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో మార్పు తీసుకురాగలమని నేతలు తెలిపారు.మండలంలోని అనేక గ్రామాల్లో ఇప్పటికే 1600 ఎకరాల్లో సాగుకు జరుగుతుందన్నారు. రైతులు ఆయిల్ ఫామ్ పంటన సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆయిల్ ఫెడ్ జిల్లా ఇంచార్జ సిహెచ్. రాములు,తహసిల్దార్ గడీల శ్రీనివాస్, ఉద్యానవన శాఖ అధికారి మానస, వ్యవసాయ శాఖ అధికారి రాం నర్సయ్య,కాంగ్రెస్ జిల్లా నాయకులు రామ సహాయం కిషోర్ రెడ్డి, ఫామ్ ఆయిల్ ఫీల్డ్ ఆఫీసర్ వెంకట్,రంజిత్, డిసిఓ ప్రసాద్ బాబు,ఇంజనీర్ కిషోర్, కాంగ్రెస్ నాయకులు మెరుగు మల్లేశం గౌడ్,నరేందర్ రెడ్డి,గ్రామ అధ్యక్షుడు ఇట్టే ప్రభాకర్ రెడ్డి,గ్రామ నాయకులు మల్లారెడ్డి, ప్రవీణ్ గౌడ్, ప్రతాపరెడ్డి, జంగం అశోక్,మాధవరెడ్డి,నాగిరెడ్డి బాలకృష్ణ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులో దాగిఉన్న ప్రతిభను వెలికితీయాలి

నెల్లికుదురు,జులై 10, ప్రభాతవార్త

విద్యార్థుల్లో అభ్యాసన సామర్థ్యాలను పెంచడంతోపాటు విద్యార్థుల్లో అంతర్గతంగా దాగి ఉన్న ప్రతిభను వెలికితీయాలని ఏఎంఓ చంద్రశేఖర్ ఉపాధ్యాయులకు సూచించారు.గురువారం మండలంలోని వావిలాల ఎంపియుపిఎస్ పాఠశాలను అకస్మీకంగా సందర్శించి,ఉపాధ్యాయులు తరగతి గది భోదన,విద్యార్థుల హాజరులతోపాటు పలు రికార్డులను పరిశీలించారు.అనంతరం ఉపాధ్యాయులు సమావేశం నిర్వహించి తగు సలహాలు,సూచనలు అందచేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఎచ్ఎం కరుణాకర్,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## గూడూరు అసెంబ్లీ నియోజకవర్గం చేయాలి

*గూడూరు, జూలై 10, ప్రభాతవార్త*

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టనున్న అసెంబ్లీ నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణలో గూడూరును అసెంబ్లీ నియోజకవర్గం చేయాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు మెరెడ్డి సురేందర్ డిమాండ్ చేసారు. పాత తాలూకా కేంద్రంగా ఉన్న గూడూరు అసెంబ్లీ నియోజకవర్గ ఏర్పాటుకు అన్ని అర్హతలు కలిగి ఉందని, ఈసారి గూడూరును అసెంబ్లీ నియోజకవర్గంగా గుర్తించాలన్న డిమాండ్‌తో పోరాటం చేసేందుకు పలు పార్టీలకు చెందిన స్థానిక నాయకులతో తాజాగా నియోజకవర్గ సాధన కమిటీ ఏర్పాటు చేసుకొని తమ ఉద్యమానికి శ్రీకారం చుట్టారు. ఈమేరకు గురువారం పట్టణంలో నిర్వహించిన తొలి సమావేశంలో సాధన కమిటీ కన్వీనర్‌గా కొనసాగుతున్న మెరెడ్డి సురేందర్ మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే గూడూరుకు ఒక ప్రతే ్యక స్థానం ఉందని, గతంలో పరిపాలనా సౌలభ్యం కోసం గూడూరును సమితి కేంద్రంగా, ఆ తర్వాత తాలూకా కేంద్రంగా కొనసాగించారన్నారు. ఇక్కడ అన్ని రకాల వసతులు, వనరులు కూడా ఉన్నాయని, పలు శాఖలకు చెందిన డివిజన్, సబ్‌డివిజన్ కార్యాలయాలు కొనసాగుతున్నాయన్నారు. నియోజకవర్గంగా ఏర్పాటు చేసేందుకు



గూడూరుకు అన్ని రకాలుగా అర్హతలున్నాయని, వెనకబడిన ప్రాంతంగా ఉన్న గూడూరును నియోజకవర్గంగా అభివృద్ధి పరిస్తే ఈ ప్రాంత ప్రజలందరికీ మేలు జరుగుతుందని, అన్ని రకాల అభివృద్ధికి ఆస్కారం లభిస్తుందని అన్నారు. స్థానిక రాజకీయ పార్టీల నాయకులు, మేధావులు, వ్యాపారులు, పారిశ్రామికవేత్తలు, కుల సంఘాల పెద్దలతో కలిసి అసెంబ్లీ నియోజకవర్గ సాధనకు సంఘటితంగా ఉద్యమించేందుకు కార్యాచరణ రూపొందిస్తామని అన్నారు. నియోజకవర్గాన్ని సాధించేవరకు ప్రభుత్వాలపై పోరాటం కొనసాగిస్తామన్నారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్, బిజెపి, ఎంసిపిఐయు, సిపిఎంఎల్ పార్టీల నాయకులు జలగం సంపత్‌రావు, కటార్‌సింగ్, పెనక రాంమూర్తి, గుండెబోయిన మల్లేష్, చెల్పూరి శ్రీశైలం, నూకల ఉపేందర్, జోగ రణధీర్, ముత్యం సురేష్, భాస్కర్, బావుసింగ్ పాల్గొన్నారు.

## గూడూరులో మహిళాశక్తి సంబురాలు

*గూడూరు, జూలై 10, ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం పిలుపులో భాగంగా గురువారం ఐకెపి ఆధ్వర్యంలో గూడూరులో ఇందిరా మహిళాశక్తి సంబురాల కార్యక్రమం నిర్వహించారు. ఈమేరకు స్థానిక అంగడి మైదానంలో నిర్వహించిన ఐదు గ్రామ సంఘాల సమావేశంలో సంఘాల ద్వారా ఆర్థిక స్వావలంబన సాధించి విజేతలైన మహిళలను సన్మానించి కొత్తగా సంఘాలలో చేరుతున్న కిషోర బాలికలను పుష్పగుచ్ఛాలు అందజేసి సంఘాలలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా క్లస్టర్ సిసి రమేష్ మాట్లాడుతూ ఈనెల 16 వరకు ఇందిరా మహిళాశక్తి సంబురాలు జరుపుకోవడం జరుగుతుందని, ఈ సంబురాల్లో నూతన పొదుపు సంఘాలను ఏర్పాటు చేయడం, సంఘంలో ఉన్న ప్రతి మహిళలకు బీమా సౌకర్యం కల్పించడం, సంఘాలలో చదువుకొని ఉన్న మహిళలను గుర్తించి వారికి ఇజిఎంఎం ద్వారా శిక్షణ ఇప్పించి వివిధ రంగాల్లో ఉపాధి కల్పించడం, ఇతర మహిళా సభ్యులకు ఆదాయం లభించే విధంగా



జీవనోపాదుల ప్రణాళికలు తయారు చేయడం జరుగుతుందని అన్నారు. సమావేశానికి హాజరైన మహిళా సభ్యులందరికీ ఆరోగ్య పరీక్షలు చేయించడం జరిగిందని, ఇకనుండి సభ్యులందరూ డిజిటల్ లావాదేవీలు చేసే విధంగా అందరికీ శిక్షణ ఇవ్వడానికి తీర్మానం చేయడం జరిగిందన్నారు. ఈ కార్య క్రమంలో విఓఎలు భారతి, శ్రీలత, విఓ ప్రతినిధులు రేష్మ, లావణ్య, సంధ్య పాల్గొన్నారు.

## కన్న తల్లిని కర్కశంగా వదిలేసారు

*గూడూరు, జూలై 10, ప్రభాతవార్త*



వంతులవారీగా తల్లిని సాకుతున్న ఆ కొడుకుల మధ్య వంతుల పంచాయతి వచ్చింది. దీంతో తమ ఇంటికి తీసుకువెళ్లే విషయంలో గొడవలు రావడంతో ఆ తల్లి దిక్కుతోచని స్థితిలో గ్రామంలోని రైతు వేదిక భవనం వద్ద తలదాచుకుంది. ఇది గమనించిన గ్రామస్తులు ఆ తల్లి దుసి ్థతి పట్ల ఆగ్రహం వ్యక్తం చేసి విషయాన్ని పోలీసులకు చేరవేశారు, దీంతో అక్కడికి వెళ్లిన పోలీసులు కొడుకులు, కోడళ్లను పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చి ఇదే పరిసి ్థతి పునరావృతమైతే

చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించి వచ్చారు. వివరాలిలా ఉన్నాయి. మండలంలోని వెంగంపేటకు చెందిన భద్రమ్మ అనే వృద్ధురాలికి నలుగురు కొడుకులు కాగా అందులో ఒకరు మృతి చెందారు. బ్రతుకుదెరువు రీత్యా వేరువేరు ప్రాంతాల్లో ఉండే కొడుకులు తల్లిని వంతులవారీగా చూసుకునేందుకు నిర్ణయించుకొని అదేవిధంగా కొనసాగుతున్నట్లు గ్రామస్తులు తెలిపారు. అయితే ఈసారి వంతు విషయంలో తలెత్తిన గొడవల నేపథ్యంలో అనుకున్న సమయానికి తల్లిని తీసుకుపోకపోవడంతో ఓ కొడుకు ఆమెను భూపతిపేట రైతువేదిక వద్ద వదిలేసాడు. దీంతో ఒక రాత్రంతా అక్కడే తలదాచుకున్న వృద్ధురాలి దుస్థితిని గమనించిన గ్రామస్తులు గురువారం పోలీసులకు ఫిర్యాదు చేసారు. కాగా వృద్ధురాలు భద్రమ్మను రైతు వేదిక వద్ద వదిలి వెళ్లిన కొడుకులకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందని, తమ తప్పు తెలుసుకున్న కొడుకులు ఇకనుండి ఆమెను బాగానే చూసుకుంటామని హామీ ఇచ్చారని ఎస్ఐ గిరిధర్‌రెడ్డి తెలిపారు. మళ్లీ ఇదే పరిసి ్థతి తలెత్తితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## మృతుల కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ

*గూడూరు, జూలై 10, ప్రభాతవార్త*

మండలంలోని పలు గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబాలను మానుకోట మాజీ ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ గురువారం పరామర్శించారు. మండలంలోని బొల్లెపెల్లి గ్రామానికి చెందిన చల్ల అ న్వేష్‌రెడ్డి, ఏపూరు గ్రామానికి చెందిన కొండాపురం సుక్కమ్మ, వాంకుడోతు రవీందర్‌లు ఇటీవల మృతి చెందగా శంకర్‌నాయక్ గురువారం ఆయా మృతుల కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. మృతులకు నివాళులర్పించారు. ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు పలువురు పాల్గొన్నారు.

## 13న మానుకోటకు తరలివెళ్లాలి

*గూడూరు, జూలై 10, ప్రభాతవార్త*

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు పద్మశ్రీ మంద కృష్ణమాదిగ ఈనెల 13న మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి విచ్చేస్తున్నందున్న మండలానికి చెందిన దివ్యాంగులందరు ఆరోజు మానుకోటకు తరలివెళ్లాలని విహెచ్‌పిఎస్ జిల్లా కార్యదర్శి రుద్ర తిరుపతి కోరారు. ఈమేరకు గురువారం సీతానాగారం గ్రామంలో నిర్వహించిన సమావేశంలో దివ్యాంగులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో శ్రీరాములు, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## 13న మానుకోటకు తరలివెళ్లాలి

*గూడూరు, జూలై 10, ప్రభాతవార్త*

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు పద్మశ్రీ మంద కృష్ణమాదిగ ఈనెల 13న మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి విచ్చేస్తున్నందున్న మండలానికి చెందిన దివ్యాంగులందరు ఆరోజు మానుకోటకు తరలివెళ్లాలని విహెచ్‌పిఎస్ జిల్లా కార్యదర్శి రుద్ర తిరుపతి కోరారు. ఈమేరకు గురువారం సీతానాగారం గ్రామంలో నిర్వహించిన సమావేశంలో దివ్యాంగులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో శ్రీరాములు, యాకయ్య తదితరులు పాల్గొన్నారు

## ముమ్మరంగా జరుగుతున్న ముఖ్యమంత్రి సభ ఏర్పాట్లు

*తిరుమలగిరి జూలై 10 ప్రభాతవార్త.*

ఈనెల 14న తిరుమలగిరి మండల కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభ ఏర్పాటు ముమ్మరంగా జరుగుతున్నాయి తుంగతుర్తి నియోజకవర్గంలో ముఖ్యమంత్రి అయిన తర్వాత తొలిసారిగా రావడంతో వినియోగ వర్గంలోని ప్రజలను అధిక సంఖ్యలో తరలించడానికి నాయకులు ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తున్నారు ముఖ్యమంత్రి వచ్చి నియోజకవర్గానికి అభివృద్ధి కార్యక్రమాలకు వరాలు కురిపించాలని నాయకులు శతవిధాలుగా ప్రయత్నాలు చేస్తూ భారీ సంఖ్యలో 50 వేలకు తగ్గకుండా జన సమీకరణ చేయాలని నాయకులలో చర్చించుకుంటున్నారు ఏది ఏమైనా ముఖ్యమంత్రి దృష్టిలో పడి అభివృద్ధి కార్యక్రమాలు అందిపుచ్చుకోవాలని నాయకులలో చర్చించుకుంటున్నారు సభ సక్సెస్ కొరకు కింది నాయకుల నుండి చర్చలు సాగుతున్నాయి ఏది ఏమైనా ఇక్కడ మాత్రం సభ సక్సెస్ వరకు తీవ్ర ప్రయత్నం అందరూ చేస్తున్నారు.




## రైతులకు నానో యూరియా పై అవగాహన

*గంగారం జులై 10 ప్రభాతవా*



గ్తంగారం మండలంలోని ఎరువుల దుకాణాలను గురువారం తనిఖీ చేసిన గంగారం ఏవో వేణు యదవ్ ఎరువుల పై ఈ సందర్భంగా మాట్లాడుతూ నానో యూరియా వాడకం తో ఎంతో మేలు జరుగుతుందని ఒక్క యూరియా బస్తాలో ఉండే నాత్రజని ఒక నానో యూరియా డబ్బాలో ఉంటుంది.యూరియా కొరత ఉన్న తరుణంలో రైతులు దీనిని ఉపయోగించాలని ,వాటి ఉపయోగలను తెలుపుతూ సరైన దశలో తగిన మొతదు లో పంటలపై పిచికారీ చేయాలని, ఆలా చేసి అధిక దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. వీటి వాడకం వల్ల భూమి, గాలి ,వాతావరణం కలుషితం జరగదని తెలిపారు . అనంతరం మామిడిగూడెం ,కోమాట్లగూడెం ,మడగూడెం గ్రామాలలో ఎరువుల దుకాణాలను తనిఖీ చేసి యూరియా నిల్వలు, స్టాక్ రిజిస్టర్ లను పరిశీలన చేశారు

## సాయిబాబా గుడిలో గురు పౌర్ణమి వేడుకలు

*గూడూరు, జూలై 10, ప్రమాద వార్త*



గురు పౌర్ణమి సందర్భంగా గురువారం గూడూరులోని షిరిడి సాయిబాబా ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ మేరకు ఆ రోజు వేకువజాము నుండే ఆలయంలో పూజా కార్యక్రమాలు ప్రారంభించగా మధ్యాహ్నం వరకు భక్తులు బాబాకు పాలాభిషేకాలు నిర్వహించారు. అనంతరం మధ్యాహ్న హారతి ఇవ్వగా భక్తులు సాయిబాబాను దర్శించుకున్నారు. తీర్థ ప్రసాద వితరణ అనంతరం ఆలయ ప్రాంగణంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకల్లో షిరిడి సాయిబాబా ఆలయ కమిటీ ప్రతినిధులతో పాటు ఆలయ పూజారి పాల్గొన్నారు.

## రాజనపల్లిలో ఆయిల్‌పాం ప్లాంటేషన్

*గూడూరు, జూలై 10, ప్రభాతవార్త*



మండలంలోని రాజనపల్లి గ్రామానికి చెందిన ఇమ్మడి దేవేందర్‌రెడ్డి వ్యవసాయభూమిలో గురువారం మెగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్ కార్యక్రమం నిర్వహించినట్లు మండల వ్యవసాయాధికారి అబ్దుల్ మాలిక్ తెలిపారు. మొత్తం నాలుగెకరాల వ్యవసాయభూమిలో 230 ఆయిల్‌పాం మొక్కలు నాటించడం జరిగిందని, ఇందుకొరకు ఉద్యానవనశాఖ ఆధ్వర్యంలో మొక్కలు, డ్రిప్ స్కీంకు రాయితీలు అందజేసారని తెలిపారు. జిల్లా ఉద్యానవనశాఖ, వ్యవసాయశాఖ, తెలంగాణ రాష్ట్ర నూనెగింజల ఉత్పత్తిదారుల సహకార సమాఖ్య లిమిటెడ్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ ఆయిల్‌పాం ప్లాంటేషన్ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు శాంతిప్రియదర్శిని, బి శ్రీకాంత్, మధు, స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# అభ్యాసన సామర్థ్యాలలో జిల్లా భేష్

**- ఎన్ఏఎస్-2024లో జిల్లావిద్యార్థుల ఉత్తమ ప్రతిభ**

**- దేశవ్యాప్తంగా ఉత్తమ జిల్లాల్లో జనగామకు చోటు**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**



*జనగామటౌన్, జూలై 10 (ప్రభాతవార్త) :* తరగతులకు సంబంధించి అన్ని అంశాలలో తెలంగాణ రాష్ట్రం నుండి జనగామ జిల్లా దేశవ్యాప్తంగా మొదటి 50ఉత్తమ ప్రతిభ కనబరిచిన జిల్లాలలో జనగామ జిల్లా స్థానం సంపాదించిందని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నాస్(ఎన్ఎఎస్)పరీక్ష కోసం జిల్లాలో అమలుపరిచిన ప్రత్యేక కార్యాచరణ గురించి కలెక్టర్ మాటల్లోనే ఆగస్టు మాసంనుండే ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకొని అమలు చేయడం జరిగిందన్నారు.ఎస్‌సిఇఆర్‌టి, రాష్ట్ర విద్యాశాఖ సహకారంతో వారు నిర్ణయించిన కార్యక్రమాలకు తోడు జిల్లాలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు.జిల్లాలో 3,6,9 తరగతులు బోధించే ఉపాధ్యాయులతో జిల్లా స్థాయి రిసోర్సు గ్రూపును ఏర్పాటు చేసుకున్నామన్నారు.ఈరిసోర్స్ గ్రూపు వారి సబ్జెక్టులలో ప్రశ్నలనిధి తయారుచేసి అన్ని పాఠశాలలకు అందజేసి, ఆయా పాఠశాలలోని మూడు, ఆరు, తొమ్మిది తరగతుల విద్యార్థులచే అభ్యాసం చేయించారు. అలాగే ప్రతినెల ఎంతటి ప్రిపరేషన్‌పై ప్రధానోపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించి రెగ్యులర్‌గా ఫాలోఫ్ చేయడం జరిగిందన్నారు.ప్రతినెల ఎమ్. ఈ.ఓల ఆధ్వర్యంలో మండలస్థాయి, కాంప్లెక్స్ స్థాయిలో కూడ సమీక్షలు నిర్వహించామన్నారు.ప్రతినెల స్కూల్ కాంప్లెక్స్ సమావేశాల్లో ఎన్ఎఎస్ ప్రశ్నల పత్రాలపై, ప్రశ్నల సరళిమీద ఉపాధ్యాయులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు.అలాగే డిస్ట్రిక్ట్ రిసోర్స్ పర్సన్ల ద్వారా రూపొందిన ప్రశ్న పత్రాలతో జిలాల్వ్యాప్తంగా మాదిరి పరీక్షలను నిర్వహించామని తెలిపారు. రాష్ట్ర అధికారులు నిర్దేశించిన నమూనా పరీక్షలు కాకుండా జనగామ జిల్లాలో ప్రత్యేకంగా మోడల్ టెస్టులను నిర్వహించి చివరగా గ్రాండ్ మోడల్ టెస్ట్ కూడా నిర్వహించి విద్యార్థుల సన్నద్ధతను ఎప్పటికప్పుడు తెలుసుకోవడం జరిగిందని తెలిపారు. అనంతరం డీఈవో డి.భోజయ్య మాట్లాడుతూ జిల్లాలో 3వ తరగతిలో 33పాఠశాలలకు చెందిన 640మంది విద్యార్థులకు, 6వ తరగతిలో 27పాఠశాలలకు చెందిన 688విద్యార్థులకు, 9వ తరగతిలో 31పాఠశాలలకు చెందిన 805విద్యార్థులకు మొత్తం 91పాఠశాలలకు చెందిన 2133మంది విద్యార్థులకు ఈసర్వే నిర్వహించారు. ఎన్ఎఎస్ పరీక్షపై ప్రతిరోజు ప్రత్యేక పీరియడ్ నిర్వహించడం జరిగిందని, ఫార్మాటివ్ అస్సెస్మెంట్ టెస్ట్, సమ్మెటివ్ అసిమెంట్ టెస్ట్‌లలో కూడా ఎన్ఎఎస్ ఆధారిత ప్రశ్నలను రూపొందించి విద్యార్థులకు పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. ముఖ్యంగా కలెక్టర్ పాఠశాల స్థాయిలో ప్రతినెలలో నిర్వహించే ఎన్ఎఎస్ పరీక్షల ఫలితాల పాఠశాల వారిగా ప్రధానోపాధ్యాయులతో సమీక్ష నిర్వహించడం, మంచి ఫలితాలు సాధించిన ప్రధానోపాధ్యాయులు అభినందించడం, అలాగే ఇతర ప్రధానోపాధ్యాయులు మంచి ఫలితాలు సాధించడానికి ప్రోత్సహించారని తెలిపారు.

## బోజ్యానాయక్‌తండాను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలి

**-జిల్లా కలెక్టర్ డా.సత్యశారద**



*నర్సంపేట, జూలై 10, ప్రభాతవార్త* బోజ్యానాయక్‌తండాను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ డా.సత్య శారద పేర్కొన్నారు. గురువారం నర్సంపేట మండలంలోని బోజ్యానాయక్ తండాలో గతంలో కొన్ని కారణాల వల్ల మూసివేయబడిన ప్రభుత్వ మండల పరిషత్ పాఠశాలను కలెక్టర్ పున:ప్రారంభించారు. బోజ్యానాయక్‌తండాలో పాఠశాల పున:ప్రారంభానికి కృషి చేసిన బోజ్యానాయక్‌తండా వారియర్స్ యువకులు, తండావాసులకు పాఠశాల స్వచ్ఛంద తరగతులు నిర్వహిస్తున్న యువకులను కలెక్టర్ అభినందించారు. బోజ్యానాయక్‌తండాలో నూతన ప్రభుత్వ పాఠశాల గదుల నిర్మాణం కోసం ప్రభుత్వ నిధులు కేటాయించగా గురువారం జిల్లా కలెక్టర్ అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామంలో ప్రభుత్వ పాఠశాల ఉండాలనే ఉద్దేశంతో పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నదని, నూతన భవనం నిర్మాణం కోసం చర్యలు తీసుకుంటామని కలెక్టర్ అన్నారు. గంగదేవిపల్లి, మరియాపూరం గ్రామాలతో పోటీపడి బొజ్జానాయక్‌తండాను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని, అందుకు కావలసిన ప్రణాళికలు రచించినచో ప్రభుత్వ పరంగా సహకారం అందిస్తామన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులతో ముచ్చటించి వారికి గణిత శాస్త్రం, ఆంగ్లంతో పలు ప్రశ్నలు వేసి జవాబు రాబట్టారు. విద్యార్థులు ఇష్టపూర్వకంగా చదివి భారవి భారత పౌరులుగా కావాలని ఆకాంక్షించారు. జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్, ఎంఈవో సారయ్య, తహసీల్దార్ రవిచంద్రరెడ్డి, ఎంపిడివో శ్రీనివాసరావు, మార్కెట్ కమిటి చైర్మన్ పాలాయి శ్రీనివాస్, ఏసీపీ రవీందర్‌రెడ్డి, సీఐ రఘుపతిరెడ్డి, ఎస్ఐ అరుణ్, గ్రామానికి చెందిన డీఎస్పీ నాగరాజు, సీఐ బి.శంకర్‌నాయక్, అదేవిధంగా బీఎన్‌టి వారియర్స్ పాల్గొన్నారు.

## అర్హులకు సామాజిక భద్రత

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



అర్హులైన వారందరికీ పెన్షన్లు అందాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ సెర్ప్ ఆధ్వర్యంలో అన్ని మండలాల ఎంపీడీవోలకు, పంచాయతీ కార్యదర్శులకు, మున్సిపల్ కమిషనర్‌కు, బిల్ కలెక్టర్‌లకి, పోస్టల్ డిపార్ట్మెంట్ సిబ్బందికి, టెక్నికల్ స్టాఫ్‌కు, ఎన్ ఎఫ్‌బిఎస్ సిబ్బందికి చేయూత పింఛన్ల పైన అవగాహన సదస్సు జరిగింది.ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా హాజరై మాట్లాడుతూ నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్స్ స్కీంనందు జనగామ జిల్లాను ముందంజలో నిలబెట్టాలన్నారు.అర్హులైన పింఛన్దారుల వివరాలను పోర్టల్లో స్పష్టంగా నమోదు చేయాలన్నారు వృద్ధులు,దివ్యాంగులు వితంతువులు,నేత కల్లుగీత, బీడీ కార్మికులకు,ఒంటరి మహిళల అవసరాలు తీర్చేందుకు చేయూత పెన్షన్ల రూపంలో ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.



సెర్ప్‌పెన్షన్ విభాగం డైరెక్టర్ గోపాల్ రావు... పెన్షన్ల వివిధ రకాలైన అర్హత అలాగే సాంకేతిక సమస్యలు ఉండే ఇన్నాంట్ స్పాజ్, డార్మెంట్ అకౌంట్స్, శాశ్వత వలస తదితర అంశాల పైన జిల్లా, మండల, గ్రామస్థాయి అధికారులు చేయవలసిన పనులను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, డిఆర్‌డిఏ పీడీ వసంత, అదనపు డిఆర్‌డిఏ నూరుద్దీన్, డీపీఎం తదితరులు పాల్గొన్నారు

# ఆయిల్‌ఫామ్ పంటల సాగుతో అధిక లాభాలు

**-జిల్లావ్యాప్తంగా ఆయిల్‌ఫామ్ మెగా ప్లాంటేసన్ మేళా**

**-పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు**



*మహబూబాబాద్ అగ్రికల్చర్,జూలై10,ప్రభాతవార్త:* మహబూబాబాద్ జిల్లావ్యాప్తంగా 200ఎకరాల్లో అన్ని మండలాల్లో ఆయిల్‌ఫామ్ మొక్కలు నాటే ఆయిల్‌ఫామ్ మెగా ప్లాంటేషన్ మేళాను గురువారం నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లో జరిగిన మెగా ప్లాంటేషన్ మేళాలో జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్‌టొప్పో, జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి జీనుగు మరియన్న, ఇంచార్జ్ వ్యవసాయ అధికారి ఎ.శ్రీనివాసలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయిల్‌ఫామ్ వలన ఎకరానికి నూనె రూపంలో 2వేల కిలోల దిగుబడి వస్తుందన్నారు. సాంప్రదాయ నూనెగింజల పంటల ద్వారా ఎకరానికి 250కిలోల నూనె రూపంలో దిగుబడి వస్తుందన్నారు. ప్రతి మనిషి రోజుకు ఆహారంలో వంటనూనె 25గ్రాములు ఉపయోగిస్తారు. అలా సంవత్సరానికి మనిషికి 10నుండి 12కేజీల వంటనూనె అవసరం. దేశీయంగా ఉత్పత్తి డిమాండ్‌కు తగ్గట్టుగా లేదని విదేశాల నుండి వంటనూనెను ప్రభుత్వం లక్ష కోట్ల విదేశీ మారకద్రవ్యాన్ని ఖర్చుచేసి ప్రతి యేటా దిగుమతి చేసుకుంటుందన్నారు. వంటనూనెల ఉత్పత్తి పెంచే క్రమంలో ఆయిల్‌ఫామ్ సాగును ప్రభుత్వం చేపట్టి పలు రాయితీలను ఎకరానికి మొక్కలపైన, బిందుసేద్యంపై, అంతర పంటల సాగుపై, యాజమాన్యానికి రూ.50వేల రాయితీ ప్రోత్సహాలు అందిస్తుందన్నారు. అకాల వర్షాలు, గాలులు, వడగళ్ల వలన పంటలకు నష్టం జరిగే అకాశం ఉందని, మార్కెట్‌లో వరి ఉత్పత్తులు ఎక్కువగా ఉన్నాయని వరి, పత్తి, మిరప పంటల సాగుకు విత్తన దగ్గర నుండి కూలీల ఖర్చు ఎక్కువ అన్నారు. ఆయిల్ ఫామ్ పంటలకు ఎలాంటి నష్టం జరుగదని ఈ పంటకు చీడపీడల బెడద తక్కువ అన్నారు. రవాణా, మార్కెట్, ప్రాసెసింగ్ సౌకర్యాలు, గిట్టుబాటు ధర కలిగిన పంట ఆయిల్‌ఫామ్ తోటలను 5ఎకరాలకు భార్యభర్తలు ఇద్దరు చూసుకోవచ్చన్నారు. కూలీలు అవసరం లేదని, పురుగు మందులు, ఎరువులు వాడకం చాలా తక్కువ తద్వారా మేలైన వాతావరణం, కాలుష్యరహిత మంచి గాలి, నీరు, భూసారం, సేంద్రియ పదార్థం పెరుగుతుందన్నారు. ఆయా ప్రాంతాల్లో జరిగిన కార్యక్రమాల్లో సహాయ వ్యవసాయ సంచాలకులు విజయ్‌చందర్, జిల్లా ఆయిల్‌ఫెడ్ ఇంచార్జ్ సి.హెచ్ రాములు, ప్రజాప్రతినిధులు, సహకారసంఘాల అధ్యక్షులు, మార్కెట్ కమిటీ చైర్మన్, డైరెక్టర్లు, మండల పరిషత్ అధికారులు, ఉద్యాన,మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, తహశీల్దార్లు, పంచాయతీ కార్యదర్శులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, ఆయిల్‌ఫెడ్ అధికారులు, బిందు సేద్య ప్రతినిధులు, అభ్యుదయ ఆయిల్‌ఫామ్ రైతులు పాల్గొన్నారు.

# పధోన్నతుల పరిశీలన కార్యక్రమం పరిశీలించిన కలెక్టర్



*జనగామ టౌన్, జూలై 10 ప్రభాతవార్త :* గురువారం జిల్లాలోని ప్రెస్టన్ విద్యాసంస్థలో గెజిటెడ్ హెడ్‌మాస్టర్ పధోన్నతులకోసం జరుగుతున్న ధ్రువపత్రాల పరిశీలన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా సందర్శించారు. ఈసందర్భంగా జరుగుతున్న ప్రక్రియ వివరాలు విద్యాశాఖాధికారి భోజన్న అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఓపెన్ స్కూల్ కి సంబంధించిన కరపత్రాలు, గోడపత్రిక, ప్రాస్పెక్టస్ ని విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో డీఈవో దర్శనం భోజన్న, స్టేట్ కోర్డినేటర్ మాధవి, ఉల్లాస్, టాస్ ఇంచార్జి శంకర్‌రావు, డీసీఈబీ సెక్రెటరీ చంద్రభాన్, ఏసిజీ రవి, సీఎంఒ నాగరాజు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల పాల్గొన్నారు.